# మనం

## కృష్ణా / గుంటూరు

ఎన్టీఆర్ - బాపట్ల - పల్నాడు

మంగళవారం | 31| మార్చి | 2026 | పేజీలు: 10






## యజ్ఞంలా సమస్యలు పరిష్కరించండి



6 లో



9 లో

# సామాజిక చైతన్యంతో స్వర్ణాంధ్ర దిశగా..

- పీ4తో పేదల జీవితాల్లో వెలుగులు
- ఇదో మహా యజ్ఞంలా విజయవంతంగా ముందుకెళ్తోంది
- ప్రతి నియోజకవర్గంలోనూ పండగలా పీ4 వార్షికోత్సవం

-విజయవాడ, మనంబ్యూరో

## పి4 పేదల బ్రహ్మాస్త్రం

పి...4 కార్యక్రమం ఒక బ్రహ్మాస్త్రమని, స్వర్ణాంధ్ర 2047 సాధనలో భాగంగా సమాజంలోని పేద ప్రజలను పేదరికం నుండి బయటకు తీసుకుని రావాలన్నదే పి....4 కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పి...4( పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్ ) మొదటి వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నానిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు.



9 లో

## సొంతింటి కల సాకారమైన వేళ..




9 లో

- జక్కంపూడిలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ
- పీఎం, సీఎం ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు₹
- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి
- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదం స్ఫూర్తితో ముందుకెళ్లాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్

# వసంత కాలనీలో అన్నదానాన్ని ప్రారంభించిన మొండితోక




కంచికచర్ల,మార్చి 30(మనం న్యూస్):స్థానిక వసంత కాలనీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చలువ పందిరిలో శ్రీరామ కమిటీ ఆధ్వర్యంలో గత నాలుగు రోజుల నుంచి శ్రీ సీతారామకల్యాణ మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణ వైసీపీ అధ్యక్షులు, ఉప సర్పంచ్ వేమా సురేష్, ఎంపీటీసీ వేమా రోజారమణి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం అన్నదానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మొండితోక ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహన్రావు వేమా సురేష్ ని ఘనంగా సన్మానించారు. అన్నదాన కార్యక్రమంలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనుభూతి చెందే పనితీరు, దీర్ఘకాలిక
# విశ్వసనీయతతో రెడ్మి 15ఏ 5జీ



గాంధీనగర్ మార్చి 30 మనం న్యూస్: ప్రజలు ప్రతిరోజూ తమ ఫోన్లను వాస్తవంగా ఎలా ఉపయోగిస్తారో అనే ఒక సాధారణ ఆలోచనతో రూపొందించబడిన స్మార్ట్ఫోన్ రెడ్మి 15ఏ 5జీని షావోమి ఇండియా విడుదల చేసింది. రెడ్మి 15ఏ 5జీ విషయాలను అనవసరంగా క్లిష్టతరం చేయకుండా, సున్నితమైన, విశ్వసనీయమైన, దీర్ఘకాలిక అనుభవాన్ని అందించడంపై దృష్టి సారిస్తోంది. 6300 ఎంఏహెచ్ బ్యాటరీ, వీడియో స్ట్రీమింగ్, సోషల్ మీడియా, కాల్స్, నావిగేషన్ వంటి వాటి అధిక వినియోగ సమయంలో కూడా, ఒకే ఛార్జ్పై రెండు రోజుల వరకు సౌకర్యవంతంగా పనిచేసేలా 15ఏ 5జీ రూపొందించబడింది. ఈ పరికరం 15 వాట్ ఛార్జింగ్తో పాటు, 7.5వాట్ వైర్డ్ రివర్స్ ఛార్జింగ్కు కూడా సపోర్ట్ చేస్తుంది. రెడ్మి 15ఏ 5జీ లో పెద్ద 6.9 అంగుళాల డిస్ప్లే ఉంది. ఇది ప్రధానంగా ఆక్టా-కోర్ 5జీ ప్రాసెసర్తో పనిచేస్తుంది. రెడ్మి 15ఏ 5జీ దీర్ఘ కాలం పాటు విశ్వసనీయంగా పనిచేసేలా రూపొందించబడినది. ఆండ్రాయిడ్ 16 ఆధారిత హైపర్ఓఎస్ 3.0పై పనిచేసే ఈ ఫోన్కు నాలుగు సంవత్సరాల ఆండ్రాయిడ్ అప్డేట్లు, ఆరు సంవత్సరాల సెక్యూరిటీ అప్డేట్లు లభిస్తాయి.

## 15 నూతన నగరాలకు తమ ప్రీమియం సేవా కేంద్రాలను విస్తరించిన షావోమీ



గాంధీనగర్ మార్చి 30 మనం న్యూస్: సాంకేతికత పరంగా అంతర్జాతీయంగా అగ్రగామి సంస్థ షావోమీ, ప్రీమియం సేవా కేంద్రాల నెట్వర్క్ను వ్యూహాత్మకంగా విస్తరిస్తూ భారతదేశ వ్యాప్తంగా 15 నూతన నగరాలలో తమ కేంద్రాలను ప్రారంభించింది. దేశవ్యాప్తంగా 100 ప్రీమియం సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలనే షావోమీ ప్రణాళికలో రెండవ దశను ఇది సూచిస్తుంది. ఈ విస్తరణ, వినియోగదారుల కోసం సౌకర్యవంతమైన అమ్మకం తరువాత అనుభవాలను మరింత అనుకూలమైన, ఆధారపడతగిన రీతిలో అందించడంపై ప్రధానంగా దృష్టి సారించి షావోమీ విలువకు తగ్గ అనుభవ వ్యూహాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఈ కంపెనీ, తమ కేంద్రాలను విజయవాడ, అమృత్ సర్, భుబనేశ్వర్, కోయంబత్తూర్లలో ప్రారంభించింది. కోల్కతాలో త్వరలోనే కార్యకలాపాలను ప్రారంభించనుంది. దశల వారీ విస్తరణలో భాగంగా, 15 కేంద్రాలు 2026 సంవత్సరం మొదటి త్రైమాసికంలో కార్యకలాపాలను నిర్వహిస్తాయి. తద్వారా ఈ ప్రీమియం సేవా కేంద్రాల సంఖ్య 25కు మొదటి దశ, రెండవ దశ విస్తరణ ప్రణాళికలో చేరతాయి. షావోమీ ప్రీమియం సేవా కేంద్రాలు ప్రస్తుతం పాట్నా, ఘజియాబాద్, త్రివేండ్రం, ఇండోర్, మధురై, లక్నో, లుధియానా, విశాఖపట్నం, సూరత్, బెంగళూరులలో ఉన్నాయని షావోమీ ఇండియా చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుధిన్ మాథుర్ పేర్కొన్నారు.

## శ్రీ గోవిందమాల భక్తసమాజం ఆధ్వర్యంలో అన్న వితరణ



గాంధీనగర్, మార్చి 30 మనం న్యూస్: శ్రీ గోవిందమాల భక్తసమాజం గోవిందగురు స్వామి ఏనుగుల వెంకట గాంధీ బాబు ఆధ్వర్యంలో సోమవారం కమిటీ సభ్యులు పుప్పాల అప్పారావు చేతుల మీదుగా పూజ కార్యక్రమం అనంతరం పాత గవర్నమెంట్ హాస్పటల్ దగ్గర అన్నవితరణ కార్యక్రమం నిర్వహించారు. గత ఆరు సంవత్సరాలుగా అన్నవితరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. దాత వాకా అఖిల సహకారంతో అన్నవితరణ చేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఏనుగుల వెంకట శ్రీనివాస్, గోపి చందన సురేష్, గద్దల ధనలక్ష్మి, దత్తి జ్యోతి, పబతి కృష్ణ, యర్రంశెట్టి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ నూతన కార్యవర్గం

- రెండవసారి అధ్యక్షులుగా అంబటి మధుమోహన్ కృష్ణ



గాంధీనగర్ మార్చి 30 మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఛాంబర్ 9వ వార్షిక సర్వసభ్య సమావేశం మరియు ఎన్నికలు 29-03-2026వ తేదీ జరిగాయి. నూతనంగా ఎన్నికైన కమిటీలో ఛాంబర్ కు రెండవసారి అధ్యక్షులుగా డిస్ట్రిబ్యూటర్ సెక్టార్ నుంచి అంబటి మధుమోహన్ కృష్ణ గారు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా వీస్ విజయ్ వర్మ పాకలపాటి ,ఎ. లోహిత్ కుమార్, సిహెచ్.లక్ష్మీ నరసింహం, కార్యదర్శిగా జె.వి.మోహన్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా పి.డి.ఆర్. ప్రసాద్ రెడ్డి, ఆర్.వి.యన్.వరప్రసాద్, యన్.యస్.మూర్తి, కోశాధికారిగా కె.రవీంద్రనాథ్ ఠాగూర్ బాబు, ఈ సీ మెంబర్స్ గా యం.శ్రీనాథరావు, పి.రమణారెడ్డి, ఉప్పాల వెంకట్రావు, డి .ప్రభాకర్ రావు,సిహెచ్.ఆర్.జె.రామచంద్ర రావు, యం. ఎస్.చౌదరి, పి.వి.రమణ మూర్తి, అనగాని శ్రీనివాసరావు, బాందేపురపు మూర్తి, డి.రాజేశ్వర రావు ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులు అంబటి మధుమోహన్ కృష్ణ గారు మాట్లాడుచూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చిత్ర పరిశ్రమ ఆశించినంత అభివృద్ధి చెందకపోవడానికి కారణాలు పరిశీలించామని, వాటన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చిత్ర పరిశ్రమ అభివృద్ధికి కృషిచేస్తామని, విజినరి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదర్శంగా మా ప్రతి ఆలోచన, ప్రతి అడుగు చిత్ర పరిశ్రమ అభివృద్ధికి పాటుపడేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రపంచ సినిమాకు ఆంధ్రప్రదేశ్ గ్లోబల్ హబ్ లా మారనుందని, ఈ నేపథ్యంలో ఇక్కడ సాంకేతిక నిపుణులు , సినీ వర్కర్స్ కి అనూహ్యమైన భవిష్యత్ ఉందని, ఈ అవకాశాలని స్థానిక యువత అందిపుచ్చుకోవాలని ప్రధాన కార్యదర్శి జే వీ మోహన్ గౌడ్, ఉపాధ్యక్షులు వీస్ విజయ్ వర్మ పాకలపాటి పిలుపునిచ్చారు.

# పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్లో గుండె వైఫల్యానికి విజయవంతంగా అత్యంత అరుదైన సీఆర్టీ-డి ప్రొసీజర్

**- హృదయ చికిత్సల్లో రాష్ట్రంలో పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ సరికొత్త రికార్డు**

**- గత సంవత్సర కాలంలో 70 ఎల్బీబీపీ పేసింగ్ ప్రొసీజర్లు, 100కు పైగా పేస్మేకర్లు, ఈపీ స్టడీస్తో పాటు రేడియో ఫ్రీక్వెన్సీ అబ్లేషన్ థెరపీలు, రెండు సీఆర్టీ-డి చికిత్సలను విజయవంతంగా నిర్వహించిన పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్**

**- అతి తక్కువ ఖర్చుతో అత్యాధునిక మల్టీ స్పెషాలిటీ వైద్యం ఇప్పుడు నగరంలోనే..**

**- పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రఖ్యాత గుండె వైద్య నిపుణులు డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు, సీఈవో డాక్టర్ ఆకాశ్ పల్లెం**




గాంధీనగర్ మార్చి 30 మనం న్యూస్: గుండె సంబంధిత చికిత్సల్లో దాదాపు మూడు దశాబ్దాలుగా నమ్మకమైన వైద్యాన్ని అందిస్తూ వస్తున్న పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ మరిన్ని కీలక మైలురాళ్లను అధిగమించింది. హృదయ సంబంధ చికిత్సల్లో అత్యంత క్లిష్టమైన, గుండె వైఫల్యం చెందిన రోగులకు ప్రాణరక్షకంగా భావించే కార్డియాక్ రీసింక్రనైజేషన్ థెరపీ విత్ డిఫిబ్రిలేటర్ (సీఆర్టీ-డి) ప్రొసీజర్లను నగరంలోని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ విజయవంతంగా నిర్వహించి ఘన చరిత్రను కొనసాగిస్తోంది. గత నెలలో రెండు సీఆర్టీ-డి ప్రొసీజర్లను విజయవంతంగా పూర్తి చేయడం విశేషంగా నిలుస్తుందని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రఖ్యాత గుండె వైద్య నిపుణులు డాక్టర్ పల్లెం పెద్దేశ్వరరావు పేర్కొన్నారు. సూర్యారావుపేటలోని పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగరంలోని కేవలం మూడు ఆసుపత్రుల్లో మాత్రమే ఈ చికిత్సలు జరుగుతున్నాయని తెలిపారు. వాటిలో రెండు చికిత్సలను విజయవంతంగా తమ ఆసుపత్రిలోనే నిర్వహించడం తమ అత్యుత్తమ ప్రమాణాలకు నిదర్శనమని చెప్పారు. సీఆర్టీ-డి అనేది హార్ట్ ఫెయిల్యూర్, ప్రాణాపాయమైన వెంట్రిక్యులర్ అరిత్మియా సమస్యలతో బాధపడుతున్న రోగులకు అత్యంత కీలకమైన చికిత్స. ఇది అవసరమైన సమయంలో డిఫిబ్రిలేటర్ షాక్ను అందిస్తూ ఆకస్మిక గుండె ఆగిపోవడాన్ని నివారిస్తుంది అని డాక్టర్ పెద్దేశ్వరరావు వివరించారు. ఇక, గుండె వైఫల్యంతో బాధపడుతున్న రోగుల్లో ఎలక్ట్రికల్ వ్యవస్థను సహజ స్థితికి తీసుకువచ్చే లెఫ్ట్ బండిల్ బ్రాంచ్ బ్లాక్ పేసింగ్ (ఎల్బీబీపీ) విధానం కూడా అత్యాధునిక చికిత్సగా ప్రాముఖ్యత పొందుతోంది. ఈ చికిత్స ప్రస్తుతం విజయవాడ నగరంలో కేవలం మూడు ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉండగా, వాటిలో పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ ఒకటిగా నిలవడం గమనార్హం. పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్లో ఇప్పటివరకు సుమారు 70 ఎల్బీబీపీ ప్రొసీజర్లు విజయవంతంగా నిర్వహించడం ఈ సెంటర్ నైపుణ్యానికి నిదర్శనంగా నిలుస్తోందని డాక్టర్ పెద్దేశ్వరరావు పేర్కొన్నారు. అదేవిధంగా ప్రతి వారం రెండు నుంచి మూడు పేస్మేకర్ ఇంప్లాంటేషన్లు నిర్వహించడం ద్వారా నిరంతర సేవలు అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ సీఈవో డాక్టర్ ఆకాశ్ పల్లెం మాట్లాడుతూ, అత్యాధునిక కార్పొరేట్ స్థాయి వైద్య సేవలను అతి తక్కువ ఖర్చుతో అందించాలన్నదే తమ లక్ష్యమని అన్నారు. సాధారణంగా ఇలాంటి క్లిష్టమైన, అరుదైన చికిత్సల కోసం రోగులు మెట్రో నగరాలకు వెళ్లాల్సి వస్తుందని, అయితే ఇప్పుడు పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్లోనే మల్టీ స్పెషాలిటీ అత్యాధునిక చికిత్సలు అందుబాటులో ఉండటంతో రోగులు ఇక్కడే సులభంగా, తక్కువ ఖర్చుతో అత్యుత్తమ వైద్య సేవలు పొందగలుగుతున్నారని తెలిపారు. మల్టీ స్పెషాలిటీ వైద్య చికిత్సలు, ఆధునిక సాంకేతికతలతో కూడిన పెద్దేశ్వర్ హెల్త్ కేర్ సెంటర్ అతి తక్కువ ఖర్చుతో చికిత్సలను అందిస్తూ ప్రజల మన్ననలను అందుకుంటోందని ఆయన పేర్కొన్నారు. కార్పొరేట్ నాణ్యత.. అందుబాటు వాస్తవం అనే నినాదంతో ఈ ప్రాంత ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలు అందిస్తామని డాక్టర్ ఆకాశ్ పల్లెం తెలియజేశారు.

# ట్రాన్స్‌జెండర్ హక్కుల్ని కాపాడండి




**విజయవాడ, మార్చి 30 (మనం న్యూస్)**:ట్రాన్స్జెండర్ హక్కులను పరిరక్షించేందుకు 2019లో అమలులోకి వచ్చిన చట్టానికి సవరణగా తీసుకొచ్చిన 2026 బిల్లు ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. ఈ బిల్లులో ప్రతిపాదించిన మార్పులు ట్రాన్స్జెండర్ సమాజ హక్కులు, గౌరవం, స్వేచ్ఛలపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశముందని పౌరసంఘాలు, హక్కుల సంస్థలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. విజయవాడ బాలోత్సవ భవన్ లో సోమవారం ట్రాన్స్ హిజ్రా గౌరవ సభ జరిగింది. ఈసభలో 150 మంది ట్రాన్స్జెండర్స్ పాల్గొన్నారు. సభకు ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.సావిత్రి, ట్రాన్స్ జండర్స్ అసోసియేషన్ సభ్యులు నీరజ అధ్యక్షత వహించారు. భారత రాజ్యాంగం కల్పించిన సమానత్వం, వివక్ష రహిత హక్కులు, వ్యక్తిగత స్వేచ్ఛ మరియు గౌరవంతో జీవించే హక్కులకు ఈ బిల్లు విరుద్ధంగా ఉందని నిపుణులు సూచించారు. ముఖ్యంగా, ట్రాన్స్జెండర్ వ్యక్తుల స్వీయ లింగ గుర్తింపును పరిమితం చేసే నిబంధనలు సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు విరుద్ధంగా ఉన్నాయని అన్నారు.ఈ సవరణ బిల్లులో ట్రాన్స్జెండర్ నిర్వచనాన్ని కుదించడం వల్ల అనేక లింగ వైవిధ్య సమూహం చట్ట పరిరక్షణ నుంచి బయట పడే ప్రమాదం ఉందనీ, గుర్తింపు ప్రక్రియలో వైద్య, పరిపాలనా అడ్డంకులు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇది ట్రాన్స్జెండర్ వ్యక్తుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించే అవకాశం ఉంది. పౌరసంఘాలు మరియు ట్రాన్స్జెండర్ ప్రతినిధులు ఈ బిల్లుపై విస్తృత స్థాయి సంప్రదింపులు జరపాలని, అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ట్రాన్స్ జెండర్ లింగ నిర్ధారణ గోప్యతకు భంగం కలిగించే అంశమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరోగ్యం, విద్య, ఉపాధి, సామాజిక భద్రత వంటి రంగాల్లో ట్రాన్స్జెండర్ వ్యక్తులకు బలమైన రక్షణలు కల్పించే విధంగా చట్టాన్ని సవరించాలని సూచిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ అంశంపై స్పష్టమైన వైఖరి ప్రకటించి, ట్రాన్స్జెండర్ సమాజంతో సంప్రదింపులు జరిపి, సమగ్ర విధానాన్ని రూపొందించాలని కోరుతున్నారు. సమానత్వం, గౌరవం, సామాజిక న్యాయం అనే రాజ్యాంగ విలువలను కాపాడే దిశగా చర్యలు తీసుకోవడం అత్యవసరం అని అన్నారు. తమకు ప్రభుత్వం చేపడుతున్న అన్ని సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్జెండర్ వ్యక్తుల హక్కులను కాపాడే దిశగా ఈ బిల్లును వెనక్కితీసుకోవాలని లేని పక్షంలో ట్రాన్స్జండర్ సమూహం దేశవ్యాప్తంగా ఆందోళన చేపడతామని తెలిపారు.

సమాన హక్కులు, గౌరవం, భద్రత కలిగిన సమాజ నిర్మాణం కోసం ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్ జండర్ జాతీయ నాయకులు రచన ముద్రబోయిన, మోనాలీసా, డి.రమాదేవి ఐద్వా నాయకులు,ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు కె.శ్రీదేవి, వై.సత్యవతి, పి.దుర్గా భవాని, ఎనఎఫఐ డబ్ల్యు. భూమిక బిందు, వసుంధర సామాజిక వేత్త, పి.పద్మ, పి. ఓ. డబ్ల్యు, ట్రాన్స్ జెండర్ నేతలు గుంటూరు దుర్గ, ఒంగోలు శ్వేత, గుంటూరు జి.సీత, పి.పద్మ విజయవాడ, ప్రీతి తెనాలి,మొనాలిసా ట్రాన్స్ జెండర్స్ బృందాల వారు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాలు ఆ విష్కరణకు గణముగా ఏర్పాట్లు



**వీరులపాడు మార్చి 30, మనం న్యూస్**: మార్చి 31న వి అన్నవరం గ్రామంలో మహనీయుల విగ్రహాల ఆవిష్కరణకు ఋఖి అధినేతపద్మశ్రీ మందకృష్ణ మాదిగతో పాటు ముఖ్యఅతిథులుగా ప్రభుత్వ విప్ నందిగామ శాసనసభ్యులు తంగిరాల సౌమ్య, ఎస్సీ కమిషన్ చైర్మన్ కొత్తపల్లి శామ్యూల్ జవహర్, మడకశిర శాసనసభ్యులు ఋఖి రాజు తిరువూర ాశాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా, మాదిగ కార్పొరేషన్ చైర్మన్ డా : ఉండవల్లి శ్రీదేవి రానున్నారు కావున నాయకులకు ఘన స్వాగతం పలుకుటం కోసం ఆదివారం వి అన్నవరం గ్రామాన్ని ఋక్కి ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులుమందపిచ్చయ్య మాదిగ మరియు కమిటీ సభ్యులతో కలిసి సందర్శించి విగ్రహాలను సభ స్థలాన్ని టీడీపీ ఎస్సీ సెల్ నందిగామ నియోజకవర్గ అధ్యక్షులు మార్కపుడి వరకుమార్ మాదిగ టీడీపీవీరులపాడు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాతంగి లక్ష్మయ్య మాదిగ గ్రామ టిడిపినాయకులతో కలిసి గ్రామాన్ని సందర్శించి పరిశీలించారు

# గ్యాస్ సిలిండర్ డెలివరీ అయిన 45 రోజుల తరువాత మాత్రమే బుకింగ్ చేసుకోవాలి

- తహసీల్దార్ నరసింహారావు

గ్యాస్ వినియోగదారులు సిలిండర్ తీసుకున్న 45 రోజుల తరువాత మాత్రమే సిలిండర్ బుక్ చేసుకోవాలని స్థానిక తహసీల్దార్ సిహెచ్ నరసింహారావు తెలిపారు. ఒక సిలిండర్ తీసుకున్న 45 రోజుల తరువాత మాత్రమే సిలిండర్ బుక్ అవుతుందన్నారు. 45 రోజులు కాకుండా బుక్ చేసిన సిలిండర్ బుక్ కాదన్నారు. మీరు గ్యాస్ కంపెనీల వద్ద పడిగాపులు కాయల్సిన పని ఉండదన్నారు. 45 రోజుల తరువాత బుక్ చేసుకుంటే సిలిండర్ మీ ఇంటి వద్దకే వచ్చి గ్యాస్ పంపిణి చేసే వాళ్ళు ఇస్తారన్నారు



# మానవతా హనుమాన్ జంక్షన్ వారిచే ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ విద్యార్థికి 11,000 ఆర్థిక సహకారం

**హనుమాన్ జంక్షన్ : మార్చి 30 ( మనం న్యూస్ )**: మానవతా హనుమాన్ జంక్షన్ నెలవారి సమావేశము సోమవారం ఉదయం ఏలూరు రోడ్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి అల్పాహారము చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావు అందించారు అనంతరం తిమ్మినీడు విద్యార్థి వి ఐ టి యూనివర్సిటీలో మూడవ సంవత్సరం ఇంటిగ్రేటెడ్ ఎంటెక్ చదువుతున్న దేశం మహేష్ కు సంస్థ నుండి 10000 వేల రూపాయలు,

నారగాని కొండల రావు 1000 మొత్తం 11000 వేల రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరికీ 44వ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

మైలవరం మార్చి 30 మనం న్యూస్: స్థానిక శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం పట్టణంలో గల తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యాలయము నందు ఘనంగా నిర్వహించడం జరిగినది. ముందుగా పార్టీ ఆఫీస్ నందు పార్టీ జెండా ఎగురవేసి భారీ ర్యాలీగా బయలుదేరి పురవీధులలో ర్యాలీ నిర్వహించినారు. తదుపరి పార్టీ ఆఫీసు నందు పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉన్న సీనియర్ కార్యకర్తలకు శాలువాలతో సత్కరించినారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.









# జక్కంపూడిలో ఎన్టీఆర్ హౌసింగ్ టిడ్కో గృహప్రవేశాలు లబ్ధిదారులకు తాళాలు ఇళ్ల పత్రాలు అందజేసిన ప్రజాప్రతినిధులు




**విజయవాడ సెంట్రల్ మార్చి 30( మనం న్యూస్ )**సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన సి బ్లాక్ నందు 284 మంది లబ్ధిదారులకు తాళాలు అందజేసిన సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు. సోమవారం జక్కంపూడిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ టిడ్కో ఇళ్ల గృహప్రవేశాల ప్రభుత్వ విప్, సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అధికారులతో కలిసి సెంట్రల్ నియోజకవర్గానికి చెందిన లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు, తాళాలు అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా:- ప్రభుత్వ విప్, సెంట్రల్ బొండా ఉమామహేశ్వరరావు , తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్రా , జిల్లా కలెక్టర్ లక్ష్మీశ , నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పాల్గొని లబ్ధిదారులకు గృహప్రవేశం చేపించి ఇళ్ల పట్టాలు, తాళాలను అందజేశారు. ఈ సందర్భంగా బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ:- టిడ్కో ఇళ్లు అత్యాధునిక సాంకేతికతతో నిర్మించబడి, పేదవారికి కేవలం ఒక ఇల్లు మాత్రమే కాకుండా సంపూర్ణ జీవన వసతులు కలిగించే విధంగా రూపుదిద్దుకున్నాయని తెలిపారు, డబుల్ బెడ్రూమ్ సౌకర్యంతో పాటు, పిల్లల కోసం పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆట స్థలాలు, తాగునీరు, విద్యుత్, డ్రైనేజీ వంటి అన్ని మౌలిక సదుపాయాలను సమగ్రంగా అందించాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ రూపొందించబడిందన్నారు.టిడ్కో ఇళ్ల కోసం ప్రభుత్వం సబ్సిడీతో పాటు బ్యాంకు రుణాలు కల్పించి, ప్రస్తుతం ప్రభుత్వం తిరిగి బాధ్యతలు చేపట్టిన తరువాత ఆగిపోయిన టిడ్కో ప్రాజెక్టులను పునఃప్రారంభించి, కాంట్రాక్టర్లకు బకాయిలు చెల్లించి పనులను వేగవంతం చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల సంఖ్యలో టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తున్నామని, పేదవారి సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఈ గృహాల వద్ద అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను సమగ్రంగా ఏర్పాటు చేసి, లబ్ధిదారుల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కూటమి ప్రభుత్వం 21 నెలల పాలనలో పేదలకు ఐదున్నర లక్షలకు పైగా ఇళ్లను పంపిణీ చేసిందని, 2025 నవంబర్లో రాయచోటి నుంచి 3 లక్షల ఇళ్లను పంపిణీ చేసిన తరువాత, రెండో విడతలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 1 లక్ష టిడ్కో ఇళ్లతో పాటు మరో 1.50 లక్షల ఇళ్లను కలిపి మొత్తం రెండున్నర లక్షల ఇళ్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్) డా. డి. చంద్రశేఖర్, జోనల్ కమిషనర్లు బి. రమ్య కీర్తన, కె. ప్రభుదాస్, కె. షమ్మీ, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యూసీడీ) ఎం. విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ అమృత్ ఇన్చార్జ్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్, చీఫ్ సిటీ ప్లానర్ కె. సంజయ్ రత్నకుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి. చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ టిడ్కో గృహాల సామూహిక గృహప్రవేశం



- **కూటమి ప్రభుత్వ నిబద్ధతకు ఇదో నిదర్శనం గద్దె అనురాధ**

**విజయవాడ తూర్పు మార్చి 30 (మనం న్యూస్)**: పేదల ఇళ్ల సమస్యను గత వైసీపీ ప్రభుత్వం రాజకీయ లాభాల కోసం మాత్రమే వినియోగించుకుందని. టిడ్కో గృహాలను పూర్తి చేయకుండా సంవత్సరాల తరబడి నిర్లక్ష్యం చేసిందని.కూటమి ప్రభుత్వం తిట్కో గృహాలను లబ్ధిదారులకు అందించి ఇచ్చిన మాటను నిలబెట్టుకుందని. ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షురాలు గద్దె అనురాధ తెలిపారు. సోమవారం ఉదయం జక్కంపూడిలో నిర్మించిన టిడ్కో గృహాల సమూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గద్దె అనురాధ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్త ఇళ్లలో ప్రవేశించిన లబ్ధిదారులను వ్యక్తిగతంగా కలుసుకుని వారితో మాట్లాడి వారి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా గద్దె అనురాధ మాట్లాడుతూ గత జగన్ ప్రభుత్వం సెంట్ భూమి పేరుతో ఇచ్చిన స్థలాలు మౌలిక సదుపాయాలు లేవని, వర్షం వస్తే మునిగిపోయావని అన్నారు. జగన్ ఇచ్చిన స్థలాలతో ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొనేవారన్నారు. 2014-2019 మధ్యలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో నిర్మించిన టిడ్కో గృహాలు నాణ్యతతో, అన్ని సౌకర్యాలతో నిర్మించబడ్డాయని, చంద్రబాబు కట్టిన టిడ్కో గృహాలకు జగన్ ఇచ్చిన సెంటు స్థలాలకు నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, ప్రజలకు ఆ తేడా తెలియకూడదనే కావాలనే జగన్ టిడ్కో గృహాలను నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం, ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని గద్దె అనురాధ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 2,50,893 టిట్కో గృహాలు అన్నింటిని కూడా పూర్తి చేసి లబ్ధిదారులకు అందించి గృహప్రవేశం చేస్తున్నామని ఇది చంద్రబాబు నాయుడు సంకల్పానికి, కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం అన్నారు. లబ్ధిదారులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ, సంవత్సరాలుగా ఎదురుచూసిన సొంతింటి కల నెరవేర్చిన కూటమి ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నరన్నారు. గతంలో ఇళ్ల కోసం ఎదురుచూసిన కష్టకాలాన్ని గుర్తుచేసుకుంటూ, ఇప్పుడు తమ కుటుంబాలకు భద్రమైన నివాసం లభించడంతో ఎంతో ఆనందంగా ఉందని చెప్పారన్నారు.

# పోలీస్ కమిషనర్‌కు ప్రజా సమస్యల వెల్లువ

- **75 ఫిర్యాదులు**



**మన సెంట్రల్ మార్చి 30 (మనం న్యూస్ )**: ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10.00 నుంచి 1.00 గంటల వరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ. ఎన్టీఆర్.జిల్లా ఇన్ చార్జ్ పోలీస్ కమిషనర్ సర్వ శ్రేష్ఠ త్రిపాటి,ఆదేశాలు మేరకు డీసీపీ ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి, కార్యక్రమాన్ని నిర్వహించారు.బాధితుల నుండి మొత్తం 57 ఫిర్యాదులు స్వీకరించి, ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుల వివరాలు:భూ / ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలు - 29 భార్యాభర్తలు, కుటుంబ కలహాలు - 07 వివిధ మోసాలు - 05 మహిళా సంబంధిత నేరాలు - 06 దొంగతనాలు - 03.కొట్లాటలు -03.ఇతర వివిధ సమస్యలు - 22 ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించారు.

# పి.జి.ఆర్.ఎస్‌కు 410 అర్జీలు



**గుంటూరు , మార్చి 30 (మనంప్రతినిధి)**: జిల్లాలో పి.జి.ఆర్.ఎస్ కు మొత్తం 410 అర్జీలు అందాయి. అందులో జిల్లా కలెక్టర్ నేతృత్వంలో జరిగిన పి.జి.ఆర్.ఎస్ కు 178, పోలీస్ సూపరింటెండెంట్ పి.జి.ఆర్.ఎస్ కు 142 అర్జీలు గుంటూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో 4 అర్జీలు తెనాలి రెవిన్యూ డివిజన్ పరిధిలో 12 అర్జీలు, గుంటూరు నగర పాలక సంస్థకు 58 మిగిలిన మున్సిపాలిటీల పరిధిలో 11 అర్జీలు అందాయి. సోమవారం ఎస్ ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ జిల్లా రెవిన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి ప్రజల నుండి ఆర్జీలను స్వీకరించారు. అర్జీదారులు పింఛన్లు రేషన్ కార్డులు గృహాలు మంజూరు చేయాలని భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యల పరిష్కారం చేయాలని కోరుతూ ఆర్జీలను సమర్పించారు. వేసవి తాపంపై కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు వేసవి తాపంపై కలెక్టర్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ చెప్పారు. వేసవి తీవ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ గంగ రాజు, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలి

- **నిరుద్యోగులకు ప్రతినెల 3000**
- **నిరుద్యోగ భృతి ఇవ్వాలి**
- **విద్యార్థి సంఘ నాయకులు**

**విజయవాడ సెంట్రల్, మార్చి 30 (మనం న్యూస్)**:రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని మరియు నిరుద్యోగ భృతి ఇవ్వాలని విద్యార్థి యువజన ఐక్య సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్ లో వినతి పత్రాలు అందించాలని పిలిపించడం జరిగింది. అందులో భాగంగా స్థానిక విజయవాడ నగరం నందు ఉన్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలని డిఆర్ఓ కి వినతిపత్రం అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు జి సంతోష్ కుమార్, ఎం యుగంధర్ వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏ. రవిచంద్ర పి డి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి ఐ. రాజేష్, ఏఐఎస్ఎఫ్ ఎన్టీఆర్ జిల్లా నాయకులు రాజు , మాట్లాడుతూ, రాష్ట్రంలో ఉన్నత విద్యను పూర్తి చేసిన లక్షలాది మంది యువతకు సరైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేకపోవడం అత్యంత ఆందోళనకరమని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాల లేని కారణంగా యువత ఇతర రాష్ట్రాలు, గల్ఫ్ దేశాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్నికల సమయంలో ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రాష్ట్రంలో వేలాది ప్రభుత్వ పోస్టులు ఖాళీగా ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయడంలో నిర్లక్ష్యం కొనసాగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులు తక్షణమే భర్తీ చేయాలనీ రెండు లక్షల 30 వేల పైచిలుకు ఉన్న ఉద్యోగాలతో సమగ్ర మెగా జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పోలీస్ శాఖలో ఖాళీగా ఉన్న 19,000 పోస్టులను భర్తీ చేసి అభ్యర్థుల గరిష్ట వయోపరిమితిని 35 సంవత్సరాలకు పెంచాలని, ఇతర అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు గరిష్ట వయోపరిమితిని 47 సంవత్సరాలకు పెంచాలని కోరారు.అర్హులైన నిరుద్యోగులకు నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి బకాయిలతో సహా చెల్లించాలని, విద్యుత్, దేవాదాయ, వ్యవసాయ, ఎక్సైజ్, మహిళా-శిశు సంక్షేమం, అటవీ తదితర శాఖల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. వాలంటీర్లకు కనీసం రూ.10,000 గౌరవ



వేతనం ఇవ్వాలని కోరారు.అదేవిధంగా విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణను నిలిపివేయాలని, ఆర్టీసీ సంస్థను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. పేద నిరుద్యోగ యువతకు ఉచిత స్టడీ సర్కిల్స్, స్టడీ మెటీరియల్ అందించి, పారిశ్రామిక శిక్షణతో పాటు ఆర్థిక ప్రోత్సాహకాలు అందించి స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహించాలని సూచించారు.ప్రభుత్వం వెంటనే స్పందించి నిరుద్యోగ సమస్యలను పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి-యువజనులను ఐక్యం చేసి దశలవారీ ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అవసరమైతే చలో అమరావతి కార్యక్రమానికి పిలుపునిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ నాయకులు యశ్వంత్ ,పిడి ఎస్ యు జిల్లా నాయకులు గణేష్, వెంకటేష్, పాల్గొన్నారు.

# కాలుష్య సమస్యలు నుండి విముక్తికి అన్ని విధాలుగా కృషి చేస్తా

**కాలుష్య నియంత్రణ జేఏసీ సంతకాల సేకరణలో పాల్గొని మద్దతు తెలిపిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**




**జగ్గయ్యపేట మార్చి 30 మనం న్యూస్**: కాలుష్య సమస్యల నుండి విముక్తికి అన్ని విధాలుగా కృషి చేస్తానని జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. కాలుష్య సమస్యలు నుండి విముక్తి కోసం శాంతినగర్ వద్ద కాలుష్య నియంత్రణ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమాల్లో పాల్గొని కాలుష్య నియంత్రణ కోసం జేఏసీ చేపట్టిన ఉద్యమానికి సంపూర్ణ మద్దతును తెలిపారు. జగ్గయ్యపేట పరిసర ప్రాంతాలలో దీర్ఘకాలంగా కొనసాగుతున్న కాలుష్య సమస్య నిర్మూలించేందుకు ఎప్పటినుంచో అధికారులు, పైస్థాయి పాలకుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకువెళ్లినట్లు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు. ఆటోనగర్ ప్రాంతంలో పలుమార్లు ప్రత్యక్షంగా పర్యటన చేశా నని తెలిపారు. బోర్లు ద్వారా నీరు కలుషితం కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులతో చర్చలు జరిపారు. గతంలో కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కూడా కాలుష్య సమస్యపై విస్తృతంగా చర్చ జరిగినట్లు తెలిపారు. జగ్గయ్యపేటను కాలుష్య సమస్యల నుండి విముక్తి కలిగించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా, కాలుష్య నివారణ కోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారని ఆ కమిటీ సభ్యులు ఇటీవల రావాల్సి ఉంది అన్నారు. సభ్యులు తప్పకుండా వచ్చి క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక సమర్పిస్తారని హామీ ఇచ్చారు.కాలుష్య సమస్యను పూర్తిగా అరికట్టేందుకు ఎంతవరకైనా కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజగోపాల్ హామీ ఇచ్చారు.

# ఇంటి గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు మార్చి 30( మనం న్యూస్ ప్రతినిధి)**: ఆంధ్రప్రదేశ్ లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఉగాది కల్లా గృహప్రవేశాలు నిర్వహిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ మార్చి 30 నాటికే రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారుల ఇళ్లలో ఆనందాన్ని నింపుతున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. సోమవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 24వ డివిజన్ శివరామ్ నగర్లో క్ఙఅ్గ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో కప్పల నాగ శ్రీమణి నిర్మించిన ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ సొంత ఇల్లు ప్రతి సామాన్యుడి కల అని అది ఆత్మగౌరవం, భరోసా స్వేచ్ఛకు ప్రతీక అని 2016లో ప్రధానమంత్రి ఆవాస్ యోజన (క్ఙఅ్గ) అర్బన్ హౌసింగ్ పథకం కింద టిడ్కో ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టిని ఎమ్మెల్యే గళ్ళా మాధవి గుర్తుచేశారు.ప్రతి సామాన్యుడికి సొంత ఇల్లు కల్పించి, మెరుగైన అర్బన్ జీవన ప్రమాణాలు అందించాలనే లక్ష్యంతో ఈ పథకం తీసుకువచ్చారని తెలిపారు. బ్యాంకు రుణాల భారం పన్నుల రూపంలో లబ్ధిదారులప్తై 3000 కోట్ల భారం పడిందని పేర్కొన్నారు. అదనంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిక్తి 4000 కోట్ల వరకు రుణాలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఎన్నికల సమయంలో మాత్రమే ఈ పథకాన్ని వైసిపి ఉపయోగించుకుని లబ్ధిదారులకు స్పష్టమైన సమాచారం ఇవ్వకుండా గందరగోళం సృష్టించారని విమర్శించారు. కొంతమంది లబ్ధిదారులు తమకు ఇచ్చిన ఇళ్ల వివరాలు కూడా తెలియక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు.ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పారదర్శకంగా న్యాయబద్ధంగా పిఎంఏవై పథకం కింద లబ్ధిదారుల పేర్లతో ఇళ్లను అందజేస్తోందని ఇది నిజమైన సుపరిపాలనకు నిదర్శనమని పేర్కొన్నారు.గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో వెంగలాయపాలెం ఫేజ్-2 కింద 832 ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరిగిందని అర్బన్ ప్రాంతాల్లో ఇల్లు లేని ప్రజల సమస్యలను పరిష్కరించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రోడ్ల పక్కన డ్రైన్ల వద్ద ప్రభుత్వ భూముల్లో భయాందోళనలతో నివసించే ప్రజలకు ఈ ఇళ్లు శాశ్వత భరోసా కల్పిస్తాయని చెప్పారు.లబ్ధిదారుల కళ్లలో ఆనందం చూడటం ఎంతో సంతోషంగా ఉందని వారి సంక్షేమం అభివృద్ధి సాధికారత కోసం నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# జిల్లాలో ఎల్పిజి నుండి పిఎన్జి వైపు మారాలి



- పిఎన్జి అందుబాటులో ఉన్న ప్రాంతాల్లో 90 రోజుల్లో కన్వర్షన్ పూర్తి చేయాలి
- జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కుమార్

మచిలీపట్నం, మార్చి 30,(మనం న్యూస్): జిల్లాలో వినియోగదారులు, వ్యాపార సంస్థలు ఎల్పిజి గ్యాస్ వినియోగాన్ని తగ్గించి, పైపుల ద్వారా సరఫరా అయ్యే సహజ వాయువు పిఎన్జి అదేవిధంగా ఇతర విద్యుత్ ఆధారిత వంట పరికరాల వినియోగం వైపు మళ్లాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కుమార్ కోరారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ మీకోసం కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ, జిల్లాలో ఇప్పటికే నాగాయలంక రిఫైనరీల నుండి సుమారు 450 కిలోమీటర్ల మేర పిఎన్జి పైప్లైన్ అందుబాటులో ఉన్నందున, ఆ సౌకర్యాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలోని మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు, వైఎస్సార్ తాడిగడప మున్సిపల్ పరిధిలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు తక్షణమే పిఎన్జి వినియోగానికి మారాల్సిన అవసరం ఉందన్నారు. పిఎన్జి కనెక్షన్ అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోని సంస్థలు 90 రోజులలోపు పిఎన్జికి మారకపోతే, వారి ఎల్పిజి కనెక్షన్లను డిస్కనెక్ట్ చేసే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో పిఎన్జికి మారాల్సిన 417 పరిశ్రమలు, 179 ఆసుపత్రులు/నర్సింగ్ హోమ్లు, 8 ప్రధాన దేవాలయాలను ఇప్పటికే గుర్తించినట్లు తెలిపారు. అలాగే అన్నా క్యాంటీన్లు, ప్రభుత్వ ఆసుపత్రులు కూడా ప్రాధాన్యత క్రమంలో పిఎన్జి వినియోగం చేపట్టాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. గృహ వినియోగదారుల్లో అవగాహన కల్పించేందుకు వచ్చే నెల 2వ తేదీన జిల్లాలో ఇండక్షన్ స్టవ్లు, బయోగ్యాస్ స్టవ్లతో ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఇందువల్ల ప్రజలు ప్రత్యామ్నాయ ఇంధన వినియోగంపై అవగాహన పెంపొందించుకుని, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా మార్పును స్వీకరించగలరన్నారు. మెఘా ఇంజనీరింగ్ ఇన్ఫ్రా లిమిటెడ్ ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ, మున్సిపల్ కమిషనర్లు ఈ మార్పు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆదేశించారు. భవిష్యత్తులో గ్యాస్ కొరత వంటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ కే చంద్రశేఖర రావు, విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ ఎన్నికల్లో కరీముల్లా ఘనవిజయం

నందిగామ, మార్చి 30, మనం న్యూస్ : నందిగామ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎన్నికలు ఎంతో ప్రతిష్టాత్మకంగా జరిగాయి.రెండు ప్యానల్స్ గా భరిలోకి దిగిన న్యావాదులు గత 15రోజులుగా హోరా హోరీగా ప్రచారం నిర్వహించారు.సోమవారం జరిగిన నందిగామ బార్ అసోసియేషన్ ఎన్నికల్లో అద్యక్షుడిగా నందిగామకు చెందిన న్యాయవాది షేక్ కరీమూల్లా ప్రత్యర్ధి పెసరమల్లి సురేష్ పై 12ఓట్ల మెజార్టీతో గెలు పోందారు. ఈ సందర్బంగా కరిముల్లాకు,ప్రభుత్వ విప్,నందిగామ ఎంఎల్ఏ తంగిరాల సౌమ్య, పలువురు ప్రముఖులు, న్యాయవాదులు, అధికారులు అభినందనలు తెలియజేశారు .కరిముల్లా విజయం సాధించిన సందర్భంగా



న్యాయవాదులు, అభిమానులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పెద్ద ఎత్తున బాణా సంచా పెల్చి అభిమానాన్ని చాటుకున్నారు.

# లాలపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంట్లో చోరీ





గుంటూరు మార్చి 30 మనం న్యూస్ క్రైమ్ రిపోర్టర్: మీడియా ముఖంగా వివరాలు వెల్లడించిన గుంటూరు జిల్లా, ఎస్పీ వకుల్ జిందాల్.. లాలాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోనీ ఇందిరా ప్రియదర్శిని కాలనీ లో ఈ నెల 7/3/2026 వ తేదీన తాళం వేసిన ఇంటిని దొంగలు దోచుకున్నారు..పట్టపగలు ఇంటి తాళం విరగకొట్టి బీరువా నీ బద్దలు కొట్టి 246 గ్రాముల బంగారం కొంత నగదును దోచుకున్నారు..దర్యాప్తు చేపట్టిన లాలపేట పోలీసులు... ఇమ్రాన్ 40 మరియు రషీద్ 38 ఈ దొంగతనం చేసినట్లుగా గుర్తించారు..ఇద్దరు దొంగలు ఉత్తరప్రదేశ్లోని గజియాబాద్ జిల్లాకు చెందిన వారు..వీరి దగ్గర నుంచి 246 గ్రాముల బంగారం.. 136 గ్రాముల గోల్ పీసెస్..132 చిన్న చిన్న వజ్రాలు నాలుగు లక్షల రూపాయల నగదుని స్వాధీనం చేసుకున్నాం..వీరిపై ఇదివరకే దొంగతనం కేసులు ఉన్నాయి బెయిల్ పై కోర్టుకు హాజరవుతూ మరల దొంగతనలకు పాల్పడుతున్నారు..

ఆంధ్రప్రదేశ్లో రాజమండ్రి, పెద్దాపురం, యానం,పరిసర ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడ్డారు.. దొంగతనం చేసిన డబ్బులతో సౌదీ,గోవా, ముసోరి, ప్రాంతాలకు విహారయాత్రలకు వెళుతూ ఉంటారు...!

# పీ4తో పేదరిక నిర్మూలన.



గుంటూరు మార్చి 30 (మనం న్యూస్ ప్రతినిధి ): జిల్లా పరిషత్ హాల్ నందు,లక్షల పేదల మార్పు తీసుకువచ్చిన 'జీరో ప్రోవర్టీ పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్షిప్ తొలి ఏడాది విజయోత్సవ వేడుక కార్యక్రమంలో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రజలకు సూచనలు సలహాలు తెలియజేసి అనంతరం మార్గదర్శకులను సత్కరించిన ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు డా. బూర్ల రామాంజనేయులు శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్వర్ణాంధ విజన్ 2047 లో భాగంగా పి4 పాలసీ(పబ్లిక్,ప్రైవేట్ ,పీపుల్ ,పార్ట్నర్షిప్) ను ప్రవేశపెట్టింది. ఈ విధానం యొక్క ప్రధాన లక్ష్యం 2047 నాటికి 'సున్నా పేదరికం' (జీరో పోవర్టీ)సాధించడం పి4 పాలసీ యొక్క ముఖ్య భావన ఏమిటంటే సంప్రదాయ పిపిపి మోడల్ ను విస్తరించి అందులో ప్రజలను కీలక భాగస్వామ్యులుగా చేర్చడం, ఈ విధంగా ప్రభుత్వం ప్రవేటు రంగం మరియు ప్రజలు కలిసి అభివృద్ధి ప్రక్రియలో భాగస్వామ్యం అవుతారు ఈ పాలసీ ఒక ముఖ్యమైన అంశం మెంటర్షిప్ ఆధారిత పేదరిక నిర్మూలన విధానం, ఇందులో అధికంగా బలమైన టాప్ 10% ప్రజలు, పేదరికంలో ఉన్న బాటమ్ 20% కుటుంబాలకు మద్దతు ఇవ్వడం లక్ష్యంగా పెట్టుకున్నారు, ఈ లబ్ధిదారులను బంగారు కుటుంబాలుగా మెంటర్లను మార్గదర్శకులుగా పిలుస్తారు. ముఖ్యంగా ఉపాధి మరియు జీవనోపాధి అవకాశాలు విద్య మరియు ఆరోగ్య సేవలకు ప్రాప్తి, నా పుణ్య అభివృద్ధి మరియు వ్యాపార అవకాశాలు సామాజిక భద్రత మరియు మౌలిక సదుపాయాలు పెరుగుదలకు దోహదపడుతుంది ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఈ కార్యక్రమం ఎంతో విజయవంతంగా అమలవుతుంది ఇదంతా మనం గర్వంగా చెప్పుకోవాల్సిన విషయం నియోజకవర్గంలో ఈ కార్యక్రమానికి మార్గదర్శకులు నుండి మంచి స్పందన లభించింది కార్యక్రమం ప్రారంభం నుండి ఇప్పటివరకు 417 మార్గదర్శకులు 7962 బంగారు కుటుంబాలకు మద్దతు అందించారు మొత్తం నియోజకవర్గంలో 18,620 బంగారు కుటుంబాలను గుర్తించడం జరిగింది, ఇందులో 7,962 కుటుంబాలను 417 మార్గదర్శకులు దత్తత తీసుకోవడం జరిగింది. కొంతమంది ముఖ్యమైన మార్గదర్శకులు తమకు తోచిన సహాయం చేసి 80 కుటుంబాలను వారి యొక్క అవసరాలను తీర్చి పేదరికం నుండి బయటకు తీసుకొని రావడం జరిగింది కమ్యూనిటీ అడాప్షన్లో కూడా ప్రతిపాడు నియోజకవర్గ ముందంజలో ఉంది కొంతమంది ముఖ్యమైన మార్గదర్శకులు పాఠశాల అభివృద్ధి కొరకు ఖ ప్లాంట్ ఏర్పాటు స్కూలు ప్రహరీ గోడ నిర్మాణం మరియు నైపుణ్య అభివృద్ధి ఏర్పాటు వంటి కార్యక్రమాలకు సహకరించారు. నియోజకవర్గంలో 9 ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు మంచినీరు అందించాలని ఉద్దేశంతో 6 మంది మార్గదర్శకులు 7.20 లక్షల ఖర్చుతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు ఆదర్శంగా నిలిచారు. పెదనందిపాడు మండలంలో గవర్నమెంట్ స్కూల్కు మార్గదర్శి తమ సొంత ఖర్చుతో 3.5 లక్షల ఖర్చు చేసి స్కూల్ కాంపౌండ్ వాల్ వాకింగ్ ప్రహరీ గోడ స్కూల్ గేటు నిర్మించారు. ఈ కార్యక్రమాలన్నీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపుతో ప్రారంభమై ఆయన ఆశయాలను సహకారం చేయడానికి ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యేగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తున్నాను ఈరోజు మనం పి4 కార్యక్రమం ఒక సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న రాజకీయ నాయకులు ఎన్జీవోలు ఎన్నారైలు సమాజంలో పైకి వచ్చిన ప్రతి ఒక్కరూ ఈ పి4 కార్యక్రమంలో భాగస్వాములు కావాలి మీ సహకారం ద్వారా మరింతమందో బంగారు కుటుంబాలకు వెలుగు నింపుదాము మనం అందరం కలిసి పనిచేస్తే జీరో పోవర్టీ లక్ష్యం అసాధ్యం కాదు, స్వర్ణాంధ్ర 2047 ఒక కల కాదు మన కలిసి సాధించగలగే ఒక నిజం.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, మహిళలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లంటే పునాదులు కాదు.. సామాజిక గౌరవం

గుంటూరు మార్చి 30(మనం న్యూస్ ప్రతినిధి): గృహ ప్రవేశ కార్యక్రమంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఇల్లంటే పునాదులు కాదని, సామాజిక గౌరవం బిడ్డల భవిష్యత్తు అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా పేదల గృహ ప్రవేశాల కార్యక్రమంలో భాగంగా గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఐపీడీ కాలనీలో శారద ఇంటి గృహ ప్రవేశానికి ఎమ్మెల్యే నసీర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే నసీర్ రిబ్బన్ కట్ చేసి శారద కుటుంబానికి ఇంటి తాళాలు అందజేశారు అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షల సంఖ్యలో గృహ ప్రవేశాలు జరిగాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో సెంటు భూమి పేరిట పేదలను దగా చేశారన్నారు. రూ.1.80 లక్షలు మాత్రమే ఇచ్చేవారని, దీనికి సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రూ.2.50 లక్షలకు పెంచామని తెలిపారు. టిడ్కో ఇళ్ల నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు శ్రీకారం చుడితే.. జగన్ గాలికి వదిలేశారన్నారు జగన్ క్రెడిట్ చోరీ వ్యాధితో బాధపడుతున్నారని ఎర్రగడ్డ ఆస్పత్రిలో చేర్పించాలని విమర్శించారు.రాజధాని అమరావతివంటి కీలక బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెడితే జగన్ అండ్ కో దూరంగా ఉండటం దారుణమని పేర్కొన్నారు. గత ఐదేళ్ల కాలంలో అమరావతి రైతులను ప్రజలను జగన్ తీవ్రంగా ఇబ్బందులకు గురి చేశారని తెలిపారు.రాష్ట్రంలో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా సీఎం చంద్రబాబు నాయుడు ప్రజలకు మంచి చేయాలనే సంకల్పంతో గృహ నిర్మాణాలు పూర్తి చేశారని చెప్పారు. ఒక వైపు అమరావతి పోలవరం ప్రాజెక్టులు నిర్మిస్తూనే మరో వైపు సూపర్ సిక్స్ తో పాటు ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని వివరించారు.



# యజ్ఞంలా సమస్యలు పరిష్కరించండి



- ఆర్జీల పరిష్కారంలో నాణ్యత ముఖ్యం
- పారదర్శకంగా, జవాబుదారి తనంతో అర్జీలను పరిష్కరించాలి..
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.

(విజయవాడ,మనం బ్యూరో): ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా అందే ఆర్జీలను యజ్ఞంలాగా , పారదర్శకంగా, జవాబుదారీతనంతో స్పష్టతతో అర్జీదారుడు సంతృప్తి చెందేలా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్)) కార్యక్రమంలో భాగంగా సోమవారం కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్జీదారుల నుండి స్వీకరించిన సమస్యలకు సంబంధించి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. చొరవ చూపాలన్నారు. ప్రతి ఆర్జీని అధికారులు వ్యక్తిగత సమస్యగా భావించి పరిష్కార మార్గం చూపాలన్నారు. పిజిఆర్ఎస్లో నమోదు అయ్యే ఆర్జీల పరిష్కారం పై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టిసారిస్తున్నారని, ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు సమస్యలను పరిశీలించి నిర్ణీత కాల పరిమితిలోగా పరిష్కరించాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు.

**98 అర్జీల నమోదు...**

ఎంఎయుడి 24, పంచాయతీరాజ్ 11, పోలీస్ శాఖకు 10, మార్కెటింగ్ 6, డిఆర్డిఏ 5, రెవెన్యూ శాఖకు సంబంధించి 5, పౌరసరఫరాలు 5, విద్య 4, వ్యవసాయం 3, విద్యుత్ 3, ఉపాధి కల్పన 3, ఆర్డబ్ల్యుఎస్ 3, హెల్త్ 2, భూగర్భ గనులు 2, దేవాదాయ 2, మత్స్య 2, సర్వే, పరిశ్రమలు, జలవనరులు, ఏపిఎస్డబ్ల్యుఆర్ఇఐఎస్, డ్వామా, కార్మిక శాఖ, రిజిస్టేషన్ అండ్ స్టాంప్స్, రోడ్లు , భవనాల కు సంబంధించిన ఒక్కో అర్జీతో కలిపి మొత్తం 98 అర్జీలను స్వీకరించడం జరిగిందని కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు.

# పదవీకాలంలో సర్పంచ్ లు గ్రామం లోచేసిన అభివృద్ధి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుంది

- సర్పంచుల సన్మాన సభలో విజయవాడ మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి
- జగ్గయ్యపేట ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచులకు ఆత్మీయ సత్కారం




జగ్గయ్యపేట మార్చి 30 మనం న్యూస్: గ్రామాల్లో సర్పంచులు తమ హయాంలోచేసిన అభివృద్ధి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుం ది అని విజయవాడ మాజీ మేయర్ ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్సిపి మహిళా అధ్యక్షురాలు రాయన భాగ్యలక్ష్మి తో సహా వక్తలు అన్నారు.నియోజకవర్గంలోని సర్పంచులు ఏప్రిల్ రెండో తారీకు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకోనున్న సందర్భంగా వారి సేవలను గుర్తించి నియోజకవర్గంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు అందరికీ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్ ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలోనియోజకవర్గంలో 45 మంది సర్పంచులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా ఎన్టీఆర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి , జగ్గయ్యపేట పరిశీలికలు మాజీ డిప్యూటీ మేయర్ ఆళ్ళ చల్లారావు , రాష్ట్ర అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ , రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) లు పాల్గొని సర్పంచులకు ఆత్మీయ సత్కారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్పంచ్లు అధికారానికి కాదు, గ్రామాల్లో చేసిన అభివృద్ధి భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలుస్తుందని, గ్రామాలను ఎంతో గొప్పగా అభివృద్ధి చేయడం జరిగింది, ఎంత గొప్పగా చేశామంటే మన తరువాత అధికారంలోకి వచ్చిన వారు ప్రారంభోత్సవాలు చేసుకునేందుకు సరిపడేంతలా చేశాం, కరోనా లాంటి మహమ్మారి టైంలో కూడా గ్రామంలో ప్రభుత్వ స్కూల్స్, గృహాల పంపిణీ, ఇంటి స్థలాలు ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నిసా బేగం, పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట, వత్సవాయి మండల పార్టీ అధ్యక్షులు పొన్నం కోటేశ్వరరావు, బూడిద నరసింహారావు, గుత్తా శంకర్రావు, రాష్ట్ర ఎంపీపీల సంఘం అధ్యక్షులు మార్కపూడి గాంధీ, ఎంపీపీ కొలుసు రమాదేవి, జడ్పిటిసి సభ్యులు వూట్ల నాగమణి-నాగేశ్వరరావు, యేసుపోగు దేవమణి-శ్రీనివాసరావు, గాదెల వెంకటేశ్వర్లు (బాబు), రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, రాష్ట్ర లీగల్ కార్యదర్శి పసుపులేటి సత్య శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి దర్శనాల వెంకటరమణ, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి మట్టా ప్రతాప్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, జిల్లా అధికార ప్రతినిధి చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృధ్వీరాజ్ , జిల్లా, నియోజకవర్గ, మండలం, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా ప్రణవ్ హోండా షోరూం ప్రారంభం



తాడేపల్లి, మార్చి 30, మనం న్యూస్: మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని పోలకంపాడులో సోమవారం సాయంత్రం నూతనంగా ప్రణవ్ హోండా షోరూంను హోండా షోరూం జోనల్ మేనేజర్ గణేష్ ప్రసాద్ ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా అమరావతి ప్రాంతంలో భాగమైన ఉండవల్లి పోలకంపాడులో నూతన బ్రాంచ్ ప్రణవ్ హోండా షోరూంను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.కస్టమర్లకు హోండా సర్వీస్ అందించడం జరుగుతుందని తెలిపారు.డోర్ సర్వీస్ కూడా అందించడం జరుగుతుందని తెలిపారు.మా బ్రాంచ్ లు తెనాలి, చెరుకుపల్లి రేపల్లె, తాడేపల్లి బైపాస్, పోలకంపాడు, ఉన్నాయని అన్నారు.అత్యవసర సర్వీస్ నంబర్ కి 8886661024 ఫోన్ చేయవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం హోండా ఏరియా సర్వీస్ ఇంచార్జి పఠాన్ సుభాని, ప్రణవ్ హోండా మేనేజింగ్ డైరెక్టర్ నంబూరు.శ్రీధర్,సర్వీస్ మేనేజర్ కూచిపూడి శ్యామ్ బాబు, షోరూం మేనేజర్ కన్నె గంటి శివ రామ కృష్ణ పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాల పిడిఎఫ్ లీక్ ఏఐఎస్ఎఫ్ ఆందోళన

**బాధ్యుల అరెస్టు, సంస్థల బ్లాక్లిస్టింగ్కు డిమాండ్**

**టెండర్ల వ్యవహారంపై పారదర్శకత కోరిన ఏఐఎస్ఎఫ్**




తాడేపల్లి, మార్చి 30, మనం న్యూస్: ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాల పిడిఎఫ్ లీక్ వ్యవహారం రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సోమవారం తాడేపల్లిలోని ఇంటర్ బోర్డు కార్యాలయం ఎదుట విద్యార్థి నాయకులు ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ నినాదాలు చేస్తూ తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఇంటర్ బోర్డు కార్యదర్శి రంజిత్ భాషాకు తమ డిమాండ్లతో కూడిన మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ, తెలుగు అకాడమీ ద్వారా ఇంటర్మీడియట్ పాఠ్యపుస్తకాల ముద్రణకు సంబంధించిన టెండర్లను దక్కించుకున్న వీజీఎస్, విక్రమ్ ముద్రణ సంస్థలు పాఠ్యపుస్తకాల సాఫ్ట్ కాపీలను ముందుగానే లీక్ చేసి కార్పొరేట్ విద్యాసంస్థలకు విక్రయించినట్లు ఆరోపించారు. సుమారు రూ.19 కోట్ల విలువైన ముద్రణ ఒప్పందాలను పొందిన ఈ సంస్థలు విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతున్నాయని తీవ్రంగా విమర్శించారు.ఇలాంటి తీవ్ర ఆరోపణలు, పత్రికా కథనాలు వెలువడినప్పటికీ సంబంధిత సంస్థలపై కేవలం షోకాజ్ నోటీసులు జారీ చేయడం, కేసులు నమోదు చేయడమే తప్ప ఇప్పటివరకు కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. గతంలో కూడా ఈ సంస్థల అక్రమాలపై పలు విద్యార్థి సంఘాలు, రాజకీయ పార్టీలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా, ఎలాంటి ఫలితం లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు.అక్రమాలకు పాల్పడుతున్న సంస్థలకు మళ్లీ మళ్లీ టెండర్లు ఇవ్వడం వెనుక కారణమేంటో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యాశాఖపై ఎప్పటికప్పుడు స్పందించే రాష్ట్ర మంత్రి నారా లోకేష్ ఈ అంశంపై ఎందుకు మౌనం వహిస్తున్నారని ప్రశ్నించారు. వెంటనే వీజీఎస్, విక్రమ్ సంస్థలను బ్లాక్లిస్టో చేర్చి, యాజమాన్యంపై క్రిమినల్ కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని కోరారు.ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా అన్ని విద్యార్థి సంఘాలను ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని స్పష్టం చేశారు.ఇంటర్ బోర్డు కార్యదర్శి రంజిత్ భాషా స్పందిస్తూ, ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి కుమార్, యశ్వంత్, శివా, యశ్వంత్ రంజిత్, అజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనలో మార్గదర్శుల సేవలు చిరస్మరణీయం



- పేద కుటుంబాలకు చేయూతనిస్తున్న మార్గదర్శులకు సత్కారం
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు
- ఘనంగా విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ స్థాయి పీ4 వార్షికోత్సవం

విజయవాడ,మార్చి, 30,(మనం న్యూస్): పేదరిక నిర్మూలన దిశగా ప్రభుత్వం చేస్తున్న కృషికి తోడుగా మార్గదర్శుల సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. సోమవారం విజయవాడ సింగ్ నగర్లోని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కార్యాలయంలో జరిగిన పీ4 వార్షికోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొన్నారు. బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో ముచ్చటించారు. తిరుపతిలోని పద్మావతి మహిళా యూనివర్సిటీలో నిర్వహించిన పీ4 వార్షికోత్సవంలో పాల్గొని గౌరవ ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం పీ4 కార్యక్రమంలో విశేష భాగస్వాములైన వారిని శాసనసభ్యులతో కలిసి సత్కరించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు తోడుగా మార్గదర్శులు చేస్తున్న సేవలు అమూల్యమని, వారి కృషివల్ల పేద కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలో అన్ని విధాలా వెనుకబడిన వర్గాలను ముందుకు తీసుకువచ్చే పీ4 కార్యక్రమం మంచి ఫలితాలు ఇస్తోందని పేర్కొన్నారు. మార్గదర్శుల సేవలు పేదరిక నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, వారు సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని ప్రశంసించారు. వివిధ పరిస్థితుల వల్ల ఏమీ తోచని స్థితిలో ఉన్నవారికి ప్రభుత్వ చేయూతతో పాటు మార్గదర్శులు అందిస్తున్న సహకారం వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా మార్గదర్శులు అయిన గుణాదిత్య ఇంటిగ్రల్ ఫౌండేషన్, కె.రవి కుమార్, జి.చక్రవర్తితో పాటు ఎస్.శ్రీనాథ్, ఎల్.వైకుంఠం, బొండా రవితేజ, బొండా సిద్ధార్థ, కె.కృష్ణ, జి.కృష్ణమోహన్, పి.శ్రీను తదితరులను కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు ఉమామహేశ్వరరావుతో కలిసి ఘనంగా సత్కరించారు.

## ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల సత్వర పరిష్కారానికి చర్యలు



- సమన్వయ శాఖల అధికారులు బాధితులకు భరోసా కల్పించాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

విజయవాడ,మార్చి, 30,(మనం ప్రతినిధి): ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు తగిన న్యాయం జరిగేలా సమన్వయ శాఖల అధికారులు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా విజిలెన్స్, పర్యవేక్షణ కమిటీ సమావేశం జరిగింది. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇళక్కియ, కమిటీ సభ్యులు తదితరులు హాజరైన ఈ సమావేశంలో జిల్లాలో పౌర హక్కుల రక్షణ, చట్టాల పటిష్ఠ అమలుపై చర్చించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి పెండింగ్లో ఉన్న 48 కేసులకు సంబంధించి పోలీసు అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ చట్టం పటిష్ఠ అమల్లో భాగంగా పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి కృషిచేయాలన్నారు. కేసులకు సంబంధించి ఛార్జీట్ల దాఖలు, ఇప్పటివరకు అట్రాసిటి బాధితులకు అందించిన పరిహారం తదితర అంశాలను రెవెన్యూ డివిజన్ల వారీగా సమీక్షించారు. కేసుల పరిష్కారానికి సబ్ డివిజన్ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి క్రమం తప్పకుండా కేసులను సమీక్షించాలని పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. అవసరమైతే వారికి కుల ధ్రువీకరణ పత్రాలు వెంటనే జారీ చేయటంలో తగిన చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సమావేశంలో జిల్లా విజిలెన్స్, పర్యవేక్షణ కమిటీ సభ్యులతో పాటు డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, డీసీపీ కేజీవీ సరిత, రెవెన్యూ డివిజన్ అధికారులు, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె.ఎల్.హర్షిత, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా సామ్రాజ్య వాదాన్ని వ్యతిరేకించాలి



మాజీ ఎమ్మెల్సీ కె ఎస్ పిలుపు

మంగళగిరి , మార్చి 30, మనం న్యూస్ : అమెరికా సామ్రాజ్యవాదం ఇతర దేశాలకు ప్రాణ సంఘటనగా మారుతున్నదని అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ప్రతి ఒక్కరు నిలవాలని మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణ్ రావు పిలుపునిచ్చారు. మంగళగిరి మండలం కాజా గ్రామంలో సిపిఎం నాయకులు కామ్రేడ్ భీమి రెడ్డి సాంబిరెడ్డి ఎనిమిదవ వర్ధంతి సభ పార్టీ కార్యాలయంలో జరిగింది. సభకు మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈదా ప్రతాప రెడ్డి అధ్యక్ష వహించారు. సభలో లక్ష్మణరావు మాట్లాడుతూ అమెరికా ఇజ్రాయిల్ దేశాలు ఇరాన్ పై దురాక్రమణకు పాల్పడుతున్నాయని యుద్ధాన్ని తెచ్చి ప్రపంచ దేశాలను సైతం నాశనం చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇతర దేశాలు ఈ యుద్ధం వలన ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. యుద్ధానికి వ్యతిరేకంగా, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అమెరికా ఆయిల్ కంపెనీలకు, మల్టీ నేషనల్ కంపెనీలకు ప్రయోజనాలు చేకూర్చేందుకు ఇతర దేశాలపై దాడులకు పాల్పడుతున్నదని చెప్పారు. ప్రస్తుతం జరుగుతున్న ఇరాన్ తో పాటు గతంలో ఇరాక్, సిరియా లాంటి దేశాలపై జరిగిన దాడులను చూసామన్నారు. వెనిజుల అధ్యక్షుని అర్ధరాత్రి దొంగతనం లాగా ఎత్తుకుపోయిన సంఘటన ప్రపంచం మొత్తం చూసిందన్నారు. ఇవన్నీ వారి యొక్క వ్యాపార ప్రయోజనాల కోసమేనని పేర్కొన్నారు. ఇరాన్ లో ఖమేని ని చంపేస్తే దేశాన్ని ఆక్రమించుకోవచ్చునని ప్రయత్నించి వారే నష్టపోయారని చెప్పారు. ప్రపంచ దేశాలన్నీ ఇబ్బందులు పడుతుంటే భారత్ లో మోదీ కనీసం మాట్లాడే పరిస్థితిలో లేకపోవడం విచారకరమన్నారు. మోదీ లొంగిపోయి విదేశీ విధానాన్ని స్పష్టం చేయడం లేదని పేర్కొన్నారు. బహుళ ధ్రువ ప్రపంచం కాకుండా ఏకచ్ఛత్రాధిపత్యం కోసం అమెరికా చేస్తున్న ప్రయత్నాలను ఆయన తప్పుపట్టారు. రాబోయే కాలంలో క్యూబా పై కూడా దాడులు చేసేందుకు అమెరికా ప్రయత్నం చేస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి అని ఇప్పటికే అత్యవసర సేవలను అందకుండా చేస్తూ అమెరికా దాని దుర్బుద్ధి ని ప్రకటించింది అన్నారు. గత కొన్ని రోజులుగా విద్యుత్తు లేక క్యూబా ప్రజలు అల్లాడుతున్నారని పేర్కొన్నారు. ఈ క్రమంలో క్యూబా కు అండగా నిలవాలని ఆయన పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈమని అప్పారావు మాట్లాడుతూ భీమిరెడ్డి సాంబిరెడ్డి స్ఫూర్తితో రైతాంగ సమస్యలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఓ ఆర్ ఆర్ రైతుల సంక్షేమం కోసం నిలవాలన్నారు. మార్కెట్లో ప్రైవేట్ ధర ప్రకారం రైతులకు నష్టపరిహారం అందించాలన్నారు. కౌలు రైతులు , వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం నిలవాలన్నారు. ఏప్రిల్ 9న, ఏప్రిల్ 12న జరిగే కౌలు రైతుల వ్యవసాయ కార్మికుల సంఘాల మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. తొలిత సాంబిరెడ్డి చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో భీమిరెడ్డి కోటేశ్వరి, తమ్ము ప్రసాద్ రెడ్డి, అప్పికట్ల ప్రకాషరావు, ఆది శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి వాలీబాల్ లీగ్-4 (ఎంవీఎల్-4) టోర్నమెంట్ పోస్టర్ ఆవిష్కరణ

- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 20 నుంచి మే 3వ తేదీ వరకు వాలీబాల్ టోర్నమెంట్
- తాడేపల్లి నారా లోకేష్ క్రీడా ప్రాంగణం లో ప్రతి రోజు మధ్యాహ్నం 3గంటల నుంచి వాలీబాల్ క్రీడలు
- గెలుపొందిన విజేతలకు రూ. లక్ష న్నర , రూ.లక్ష , 50 వేలు నగదు బహుమతులు ప్రధానం
- మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వారు మాత్రమే పాల్గొనుటకు అర్హులు

మంగళగిరి టౌన్, మార్చి 30, మనం న్యూస్: రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పుట్టినరోజు ను పురస్కరించుకొని తాడేపల్లి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం లో ఏప్రిల్ 20వ తేదీ నుంచి మే 3వ తేదీ వరకు మంగళగిరి వాలీబాల్ లీగ్- 4 టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు బోగి వినోద్ తెలిపారు. నియోజకవర్గంలోని క్రీడాకారులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో మంత్రి నారా లోకేష్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రతిభగల క్రీడాకారులు వెలుగులోకి రావడానికి ఇలాంటి లీగ్లు ఉపకరిస్తాయని పేర్కొన్నారు. ప్రథమ బహుమతి రూ. ఒక లక్ష యాభై వేల రూపాయలు ద్వితీయ బహుమతి రూ. లక్ష , తృతీయ బహుమతి రూ. 50 వేల నగదు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల క్రీడాకారులు ఏప్రిల్ 1 వ తేదీ నుండి 7వ తేదీ లోపు మంగళగిరిలోని టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెన్ భవన్లో పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు పోటీలను నిర్వహిస్తామన్నారు. మరిన్ని వివరములకు 9866483147, 6303097355 నెంబర్లకు కాల్ చేసి వాలీబాల్ టోర్నమెంట్ కు సంబంధించిన వివరాలు తెలుసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 7 వ తేదీ లోపు మొదటిగా రిజిస్ట్రేషన్ చేసుకొన్న 64 జట్టులకు జట్లకు మాత్రమే పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.10 మంది టీం యొక్క ఆధార్ కార్డు, ఫోటో మరియు ఓటర్ ఐడి కార్డు యొక్క జిరాక్స్ లను మంగళగిరి కార్యాలయంలో సమర్పించాలన్నారు. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని యువకులు, క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని బోగి వినోద్ తెలియజేశారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేదన్నారు. ప్రతి మ్యాచ్ కు గంటకు ముందు టోర్నమెంట్ ఆర్గనైజర్లకు మీ యొక్క టీమ్ మొత్తం రిపోర్ట్ చేయాలని తెలియజేసారు.



# నరసరావుపేట రావిపాడు రోడ్ స్వర్గపురి ప్రక్కన 25 వార్డ్ 24 వార్డ్ పరిధిలో రూ. 5 కోట్లతో 33/11 కె.వి. విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన చేసిన: ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు



నరసరావుపేట మార్చి 30 (మనం న్యూస్ ప్రతినిధి)፥ విద్యుత్ చార్జీలు తగ్గించాం నిరంతరం కరెంట్ సప్లై చేస్తున్నాం: ఈ ఘనత ఉమ్మడి కూటమి ప్రభుత్వం మరియు గౌరవనీయులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు గారు మరియు విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు నరసరావుపేట నియోజకవర్గ పరిధిలో విద్యుత్ సమస్యల శాశ్వత పరిష్కారానికి మరియు వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం కృషి చేస్తోందని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబుఅన్నారు రావిపాడు రోడ్డులోని కాసు బ్రహ్మానందరెడ్డి పార్క్ ప్రక్కన సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ ఆఫ్ ఏపీ లిమిటెడ్ (ఏపిసిపిడిసిఎల్) ఆధ్వర్యంలో సుమారు 5 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన 33/11 కె.వి. విద్యుత్ ఉప కేంద్రానికి ఆయన ఈరోజు ఘనంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణ విస్తరణతో పాటు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని ఈ నూతన సబ్ స్టేషన్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కేంద్రం అందుబాటులోకి రావడం వల్ల రావిపాడు రోడ్డు మరియు పరిసర ప్రాంతాల్లోని కాకతీయ నగర్.వల్లపు చెరువు. పాలపాడు.జ్యోతి నికేతన్. రెడ్డి నగర్.బాలయ్య నగర్. వేలాది కుటుంబాలకు లో-వోల్టేజ్ సమస్య తప్పుతుందని, నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ సరఫరా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడబోమని నిర్ణీత కాల వ్యవధిలో ఈ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్య మండల పార్టీ ప్రెసిడెంట్ విశ్వేశ్వరరావు కపిలవాయి విజయకుమార్ సీతయ్య గోవర్ధన్ రావెల నాగేశ్వరావు రావిపాడు గ్రామ నాయకులు 24 25 వార్డు నాయకులువిద్యుత్ శాఖ అధికారులు ఎస్సీ డిఈ ఏఈ ఏడి నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదరిక నిర్మూలనే ధ్యేయం

జీరో పావర్టీ - ౖ4' పథకం ప్రథమ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, మార్చి 30, మనంన్యూస్፥** సమాజంలో అత్యంత వెనుకబడిన, ఎటువంటి ఆస్తిపాస్తులు లేని పేద కుటుంబాలను గుర్తించి,వారిని ఆర్థికంగా నిలబెట్టడమే 'పి4' (ౖౌట్బౌ ౖటౌజ్బుటజీర్చి ౖషీ ౖటౌట్ఇ్చటౌఙట) కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు కొనియాడారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన 'జీరో పావర్టీ - ౖ4' పథకం ప్రథమ వార్షికోత్సవ వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని, గత ఏడాది కాలంగా ఈ పథకం సాధించిన విజయాలను అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గౌరవనీయులు జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల గారి ప్రత్యేక చొరవతో ఈ పథకం ద్వారా ఎంతో మంది లబ్ధి పొందడం హర్షణీయమని, పేదల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేదవాడి గడపకు చేరాలని, అధికారులు మరియు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి నరసరావుపేటను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో ఈ పథకం ద్వారా మరిన్ని కుటుంబాలకు ఉపాధి కల్పించి, వారి జీవితాల్లో వెలుగులు నింపుతామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో భాగంగా నరసరావుపేటలో 'పి4' కింద స్వచ్ఛందంగా సేవలు అందిస్తూ పేదలకు అండగా నిలిచిన పలువురు ప్రముఖులకు ఉత్తమ, విశిష్ట మార్గదర్శి పురస్కారాలను, ప్రశంసా పత్రాలను అందజేశారు. పురస్కారాలు అందుకున్న ప్రముఖులు, - కోట లక్ష్మణ్ (మురళి పెయింట్స్ అధినేత), రామ శేషగిరిరావు (ఎం.ఏ.ఎం కళాశాల చైర్మన్), వడ్లమూడి కిషోర్ , నల్లపాటి శివ , ఈ కార్యక్రమంలో కపలవాయి విజయ్ కుమార్ , ఆర్డీవో బాలకృష్ణ , ఇతర ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులు, పి4 సిబ్బంది మరియు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వార్షికోత్సవ వేడుకల్లో జోష్ నింపిన అభిరామ్



**ఘనంగా ఫస్ట్ క్రై ఇంటెల్లిటోట్స్ విద్యా సంస్థ వార్షికోత్సవం**

(విజయవాడ,మనం న్యూస్)፥ విద్యతోపాటు విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలని, చిన్నారుల్లో సృజనాత్మకను పెంపోందించే విధంగా తల్లిదండ్రులు, అధ్యాపకులు కృషి చేయాలని ఫస్ట్ క్రై ఇంటెల్లిటోట్స్ విద్యాసంస్థ వార్షికోత్సవం వేడుకలకు ముఖ్య అతిధులుగా హాజరైన సురేంద్ర , అనూపమా,రాంబాబులు పిలుపునిచ్చారు. స్థానిక మొగల్రాజపురం లోని ఫస్ట్ క్రై ఇంటెల్లిటోట్స్ వి ద్యా సంస్థవార్షికోత్సవ వేడుక' ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థులు చేసిన,నృత్యాలు,డాన్సులు ఎంతగానో అకట్టుకున్నాయి. చిన్నారి అభిరామ్ కొప్పారపు తన బుడి బుడి అడుగులతో వేసిన స్టేప్పులు చూపరులను మంత్రముగ్ధులను చేశాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ - పి.జ్యోతి సాయి ముఖ్య అతిథులు సురేంద్ర,డాక్టర్. అనురూప, రాంబాబు. విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.








# ఆశయాలకు అనుగుణంగా పెదకూరపాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్




**అచ్చంపేట,మార్చి, 30,(మనం న్యూస్)፥** అచ్చంపేట మండలం చిగురుపాడు గ్రామంలో నిర్వహించిన ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు పర్యటన కార్యక్రమంలో పెదకూరపాడు నియోజకవర్గ ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం 51వ రోజుకు చేరుకోగా గ్రామ ప్రజల నుంచి నేరుగా అర్జీలను స్వీకరించి వారి సమస్యలను స్వయంగా విని పరిష్కార దిశగా చర్యలు ప్రారంభించారు ప్రజలతో నేరుగా మమేకమవుతూ వారి సమస్యలను తెలుసుకోవడం ద్వారా త్వరితగతిన పరిష్కారం అందించడమే లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలో ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు తక్షణమే పరిష్కరించగలిగే సమస్యలను వెంటనే పరిష్కరించాలని, మిగిలిన సమస్యలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై స్థానిక నాయకులతో ఎమ్మెల్యే సమగ్రంగా చర్చించారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు.

# ఆరోగ్యమే..మహాభాగ్యం

**లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి.**



**అచ్యుతాపురం,మార్చి,30(మనం న్యూస్)፥** నాణ్యమైన ఆహారంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని,ప్రతి రోజు మనం తీసుకునే ఆహారంలో పోషక విలువలు ఉండే విదంగా జాగ్రత్తలు తీసుకోవాలని లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి పేర్కొన్నారు. అచ్యుతాపురం ప్రజల కోసం లీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అచ్యుతాపురం ఏపీ సెజ్ లోని ఏపీఐఐసీ భవనం సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ వైద్య శిబిరానికి సంబంధించి ప్రధానంగా ఈ ఉచిత వైద్య శిబిరం ద్వారా సుమారు 200 మందికి పైగా ప్రజలు లబ్ధి పొందారు. పాల్గొన్న వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు ముఖ్యంగా హ్యాండ్ గ్రిప్ స్ట్రెంత్ (చేతి పట్టు బలం పరీక్ష) (బాడీ మాస్ ఇండెక్స్) (హిమోగ్లోబిన్ పరీక్ష) (రాండమ్ బ్లడ్ షుగర్) (రక్తపోటు) (బోన్ మినరల్ డెన్సిటీ - ఎముక సాంద్రత పరీక్ష) బాడీ కంపోజిషన్ అనాలిసిస్ (శరీర తత్వ విశ్లేషణ) పరీక్షల అనంతరం, వైద్యులు మరియు పోషకాహార నిపుణులు నివేదికలను పరిశీలించి, అవసరమైన ఆహారపు అలవాట్లు మరియు జీవనశైలి మార్పులపై రోగులకు వ్యక్తిగత కౌన్సెలింగ్ ఇచ్చారు. ముఖ్య అతిథిగా లీ ఫార్మా డైరెక్టర్ ఆళ్ళ లీలారాణి మాట్లాడుతూ మనం రోజు తీసుకునే ఆహారంలో కచ్చితంగా పోషకాలు ఉండే విధంగా చూసుకోవాలని,మహిళలు పోషకాలతో ఉన్నా అహారాన్ని నిత్యం తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకున్నేందుకు లీ ఫార్మా అధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని,ఉచిత మెగా వైద్య శిరాలు పెద్ద ఏత్తున నిర్వహిస్తున్నామని వివరిచారు.ప్రజలు ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులైన సరోజిని మరియు జయలక్ష్మి (క్యాంప్ కోఆర్డినేటర్లు) లీ ఫార్మా హెచ్ఆర్ విభాగం: ఉష , నరేష్ ,, చంటి ,, తారక్ , డాక్టర్ రాజారామ్, మాధురి మరియు క్రాంతి (పోషకాహార నిపుణులు) భాగ్యలత (ఫ్రూ) లీ ఫార్మా సిబ్బంది,తదితరులు పాల్గోన్నారు.

# సొంతింటి కల సాకారమైన వేళ..



**- జక్కంపూడిలో లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ**

**- పీఎం, సీఎం ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు≂**

**- వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాకారానికి ప్రతిఒక్కరూ కృషిచేయాలి**

**- ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త నినాదం స్ఫూర్తితో ముందుకెళ్లాలి**

**- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్**

విజయవాడ,మార్చి, 30,(మనం ప్రతినిధి) పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా పీఎం, సీఎం ఆకాంక్షలకు అనుగుణంగా లబ్ధిదారులకు సొంతింటి కల నెరవేరిందని.. సొంతిల్లు పొందిన ప్రతిఒక్కరికీ శుభాకాంకలు తెలియజేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు, గద్దె రామ్మోహన్ అన్నారు. సోమవారం జక్కంపూడిలోని ఎన్టీఆర్ నగర్లో జరిగిన లబ్ధిదారులకు టిడ్కో ఇళ్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు గద్దె రామ్మోహన్, బోండా ఉమామహేశ్వరరావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్ఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సొంతిల్లు అనేది జీవితకాల కల అని.. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారుల కృషితో అది నేడు నెరవేరిందని పేర్కొన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఎక్కడా రాజీ పడకుండా కృషిచేయడం వల్ల ఇంతమంచి కార్యక్రమాన్ని నిర్వహించుకుంటున్నామని పేర్కొన్నారు. వివిధ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయని.. ఈ రోజు జక్కంపూడి ఎన్టీఆర్ నగర్లో 2,256 ఇళ్లను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతోందన్నారు. మిగిలిన ఇళ్లను కూడా త్వరితగతిన పూర్తిచేసి రెండు మూడు నెలల్లో అందజేస్తామని వెల్లడించారు. ఒక్క రూపాయితోనే పొందిన 300 ఎస్ఎఫ్టీ ఇంటి మార్కెట్ ధర ప్రస్తుతం రూ. 12 లక్షలు ఉందని.. అదేవిధంగా దాదాపు మూడున్నర లక్షలతో పొందే 365 ఎస్ఎఫ్టీ ఇల్లు రూ. 14 లక్షలు, దాదాపు రూ. 4 లక్షలతో పొందే 430 ఎస్ఎఫ్టీ ఇల్లు రూ. 17 లక్షల వరకు ఉందని వివరించారు. దీన్నిబట్టి ఏస్థాయిలో స్థిరాస్తి సొంతమైందో అర్థం చేసుకోవచ్చన్నారు. మంచి రహదారులు, విద్యుత్, మంచినీటి సౌకర్యం, డ్రెయిన్లు, పార్కులు ఇలా సకల సౌకర్యాలూ కల్పించడం జరుగుతోందని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.

### వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర దిశగా..:

వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్ర లక్ష్యంగా వేస్తున్న అడుగుల్లో వడివడిగా నడవాలని సూచించారు. ప్రతిఒక్కరూ కాలనీలో పారిశుద్ధ్యం బాగుండేలా చూడాలని.. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకుండా ప్రతినబూనాలని పేర్కొన్నారు. ఒక కుటుంబం-ఒక పారిశ్రామికవేత్త లక్ష్యాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటూ ముందడుగు వేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

### ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం: ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు

చిన్నదో, పెద్దదో సొంతిల్లు ఉండాలనేది ప్రతిఒక్కరి జీవిత కల అని.. ఆ కలను నేడు నెరవేర్చడం జరిగిందని శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. పేదవానికి పక్కా ఇల్లు ఉండాలనేది నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు సంకల్పించి అడుగులు వేస్తే చంద్రబాబు నాయుడు తన హయాంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఇళ్లు కట్టించి ఇచ్చారన్నారు. నాణ్యతలో ఎక్కడా రాజీపడకుండా ఇళ్ల నిర్మాణం జరిగిందన్నారు. ఇల్లు వస్తుందో రాదో అనే ఆందోళన లబ్ధిదారుల్లో ఉండేదని.. మాటను నిలబెట్టుకుండా ఈ రోజు ఇళ్లను అప్పగించడం జరిగిందన్నారు.

### పేదల కష్టాలు తొలగాయి: ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ మాట్లాడుతూ పేదల అద్దె ఇంటి కష్టాలు నేడు తొలగాయని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గరి నుంచి శరవేగంగా ముందడుగు వేసి ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి అప్పగించడం జరుగుతోందన్నారు. పూర్తయిన ఇళ్లు పూర్తయినట్లుగా వెనువెంటనే లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. సొంతింటిని పొందిన ప్రతిఒక్కరికీ అభినందనలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో టిడ్కో ప్రాజెక్టు డైరెక్టర్ బి.చిన్నోడు, విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్) డా. డి.చంద్రశేఖర్, జోనల్ కమిషనర్లు బి.రమ్య కీర్తన, కె.ప్రభుదాస్, కె.షమ్మీ, ప్రాజెక్ట్ ఆఫీసర్ (యూసీడీ) ఎం.విజయలక్ష్మి, జాయింట్ డైరెక్టర్ అమృత్ ఇంచార్జ్, ఎస్టేట్ ఆఫీసర్ ఏ.శ్రీధర్, చీఫ్ సిటీ ప్లానర్ కె.సంజయ్ రత్నకుమార్, సూపరింటెండింగ్ ఇంజనీర్ (వర్క్స్) వి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక చైతన్యంతో స్వర్ణాంధ్ర దిశగా..

**- పీ4తో పేదల జీవితాల్లో వెలుగులు**

**- ఇదో మహా యజ్ఞంలా విజయవంతంగా ముందుకెళ్తోంది**

**- ప్రతి నియోజకవర్గంలోనూ పండగలా పీ4 వార్షికోత్సవం**

**- జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్**

(విజయవాడ,మనంబ్యూరో): స్వర్ణాంధ్ర దిశగా వేస్తున్న అడుగుల్లో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు అనుగుణంగా ప్రారంభమైన పీ4 కార్యక్రవ ౦ం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని.. ఇదో మహా యజ్ఞంలా విజయవంతంగా ముందుకెళ్తోందని జిల్లా ఇన్చార్జ్ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ అన్నారు.పీ4 కార్యక్రమం వార్షికోత్సవం సందర్భంగా కలెక్టరేట్ శ్రీ ఏవీఎస్ రెడ్డి హాల్లో సోమవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమానికి మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్గా హాజరుకాగా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి బంగారు కుటుంబాలు, మార్గదర్శులతో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా పీ4 కార్యక్రమం అమల్లో విశేష భాగస్వామ్యంతో స్ఫూర్తిగా నిలిచిన నలుగురికి జిల్లాస్థాయి అవార్డులు ప్రదానం చేశారు. అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్ తరఫున హెచ్ఆర్ వైస్ ప్రెసిడెంట్ జి.మోహన్రావు అవార్డు అందుకున్నారు. అదేవిధంగా కేసీపీ లిమిటెడ్ నుంచి సీఎస్ఆర్ హెడ్ రాఘవేంద్రరావు సర్టిఫికెట్ను స్వీకరించారు. కె.మనోజ్ కుమార్ తరపున ఆయన సతీమణి దీపిక సర్టిఫికెట్ అందుకోగా మేడసాని కిషోర్ కుమార్ కూడా ప్రశంసా పత్రాన్ని పొందారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ రోజు అవార్డులు అందుకున్న మార్గదర్శులను అభినందిస్తున్నట్లు తెలిపారు. వీరి స్ఫూర్తితో మరింత మంది మార్గదర్శులుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గౌరవ సీఎం దేశంలో ఎక్కడాలేని విధంగా పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించి.. పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలకు చేయూతగా మార్గదర్శులు ముందుకు వచ్చేలా స్ఫూర్తినిస్తున్నారని పేర్కొన్నారు. సమాజంలో ఇప్పటికే ఆర్థికంగా ఎదిగిన మంచి మనసున్న వ్యక్తులు, సంస్థలు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదని పేర్కొన్నారు. పీ4 సర్వే, అడాప్షన్ విషయంలో జిల్లా నెం.1గా నిలిచేలా అధికార యంత్రాంగం కృషిచేస్తోందని చెబుతూ తాను కూడా పీ4 కార్యక్రమంలో భాగస్వామినయ్యానని.. ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, జాబ్ మేళాల ద్వారా వేలాది మందికి ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు ప్రతిభావంతులైన 25 మంది పేద విద్యార్థులకు ఉచిత వసతి, భోజన సదుపాయంతో సివిల్స్ శిక్షణ ఇప్పించడం జరుగుతోందని, ఇందుకు నెలకు రూ. 2,50,000 వరకు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి వివరించారు.కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో కీలక భాగస్వాములైన మార్గదర్శుల సేవలను గుర్తించడం, వారిని సత్కరించడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. జిల్లాలో 99,890 బంగారు కుటుంబాలు ఉన్నాయని.. ఇప్పటివరకు 6,442 మార్గదర్శులు బంగారు కుటుంబాలకు అండగా నిలిచి ఆయా కుటుంబాలు అన్ని విధాలా ఎదిగేందుకు చేయూతనిస్తున్నారని వివరించారు. పీ4 కార్యక్రమం జిల్లాలోని ముప్పాళ్లలో మొదలైంది మొదలు ఆనాటి నుంచి నేటి వరకు విజయవంతంగా ముందుకు వెళ్తోందని పేర్కొన్నారు. బంగారు కుటుంబాలు ఆర్థికంగా స్వయం సమృద్ధి సాధించేలా తమ కాళ్లపై తాము నిలబడేలా చేయూతనిస్తున్నారని కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. ఏడాది ప్రగతిని సమీక్షించుకొని మరింత ఉత్సాహంతో ముందడుగు వేస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈరోజు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లోనూ పండగా పీ4 వార్షికోత్సవం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం, వివిధ శాఖల అధికారులు, బంగారు కుటుంబాలు, మార్గదర్శులు పాల్గొన్నారు.






# పేదలకు, సంపన్నులకు మధ్య వారధి పి4

**బంగారు కుటుంబాల భవిష్యత్తుకు భరోసా.**

**పి-4కు రూ.5లక్షల స్వంత విరాళం ప్రకటనః ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు.**



మైలవరం మార్చి 30 మనం న్యూస్:పేదలకు సంపన్నులు సహాయం చేసేందుకు, తద్వారా పేదరికం లేని సమాజం నిర్మించాలనే ప్రధాన లక్ష్యంతో సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనల నుంచి ఉద్భవించిన పి-4 అనే కార్యక్రమం నేటితో ఏడాది పూర్తి అయిందని స్థానిక ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్వీ కల్యాణమండపంలో పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్ట్నర్ షిప్ (పి-4) కార్యక్రమం ప్రథమ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లైవ్ కార్యక్రమం వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ ఎన్నారైలు సహా పేదలకు మద్దతుగా నిలిచేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చే ఎవరైనా పి-4 వేదికను వినియోగించు కోవచ్చన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న వారికి చేయూత అందించడమే పీ-4 ముఖ్య ఉద్దేశమన్నారు. పి-4 కార్యక్రమంలో సంపన్నులు మరింత మంది భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. వికసిత భారత్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర విజన్ - 2047ను రూపొందించారని అన్నారు. దీని సాధనకు అందరం సమన్వయంతో ఐకమత్యంగా కృషి చేద్దామన్నారు. బంగారు కుటుంబాలకు సాయం చేసే సంపన్న కుటుంబాల మార్గదర్శులను ఘనంగా సత్కరించారు. ఇటువంటి కార్యక్రమాలు సహాయం చేయడానికి ముందుకొచ్చే వారిలో స్ఫూర్తిని నింపుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ), బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి నూతులపాటి బాల కోటేశ్వరరావు (బాల), అధికారులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పి4 పేదల బ్రహ్మాస్త్రం

మచిలీపట్నం మార్చి 30,మనం న్యూస్): పి...4 కార్యక్రమం ఒక బ్రహ్మాస్త్రమని, స్వర్ణాంధ్ర 2047 సాధనలో భాగంగా సమాజంలోని పేద ప్రజలను పేదరికం నుండి బయటకు తీసుకుని రావాలన్నదే పి....4 కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు.సోమవారం మధ్యాహ్నం నగరంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో పి...4( పబ్లిక్ ప్రైవేట్ పీపుల్స్ పార్టిసిపేషన్ ) మొదటి వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచే నానిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పి...4 ఒక బ్రహ్మాస్త్రం లాంటిదని, జిల్లాలో 78,000 మందిని బంగారు కుటుంబాలను, , 2903 మంది మార్గదర్శిలను గుర్తించామని వారు 44,270 మంది బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారన్నారు. చాలామంది మార్గదర్శిలు దత్తత తీసుకునేందుకు ముందుకు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఇదొక పరిణామ క్రమం అని ఇంకా అంతం కాలేదన్నారు. ఇంకా చాలా మెరుగుపరచవలసిన అవకాశాలు ఉన్నాయన్నారు.మార్గదర్శిలు బంగారు కుటుంబాలను లోతుగా అధ్యయనం చేసి వారికి కావలసిన సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న సహాయం పేదల జీవితాల్లో ఎంతో గొప్ప మార్పు తెస్తుందన్నారు. కేవలం ఆర్థిక సహాయం చేయడమే కాకుండా బంగారు కుటుంబాలకు వారి అభ్యున్నతి కోసం సరైన సమయంలో సరైన మార్గ నిర్దేశం చేయడం కూడా ఒకరకంగా వారికి మేలు చేస్తుందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ (ఎఫ్ ఎల్ ఎన్)అభ్యసన సామర్థ్యం ఉండాలన్నారు. విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే కూడికలు, తీసివేతలు, భాగాహారాలు, హెచ్చింపులు అనే నాలుగు రకాల కనీస అభ్యసనం వచ్చి ఉండాలన్నారు. కొంతమంది విద్యార్థులు ఆ విధంగా కనీస అభ్యసనం సామర్థ్యం లేకపోవడం గుర్తించి వారికి సరైన పద్ధతిలో చదువు నేర్పించే విధంగా 1600 మంది నిర్మాణ్ వాలంటీర్లను పి..4 కింద గుర్తించి అనుసంధానం చేశామన్నారు. విద్యార్థులకు వ్యక్తిగత శ్రద్ధతో తీసుకుని అభ్యాసనం చేయిస్తే వాళ్లలో నమ్మకం పెరిగి వారి జీవితాలు బాగుపడతాయన్నారు.ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూసమాజంలో పేదరికం నిర్మూలనకు పి....4 కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. సమాజంలో అందరూ సమానంగా ఉండాలని అనాది నుండి పేదలను ఆదుకునే పరిస్థితి ఉందన్నారు. ఆనాడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఉన్నత చదువులు చదువుకోవడానికి విదేశాలు వెళ్లడానికి బరోడా మహారాజు ఆర్థిక సహాయం అందించారు. దీంతో అంబేద్కర్ ప్రముఖ న్యాయవాదిగా తయారై మన దేశానికి వచ్చారన్నారు.మన ఇంట్లో పని చేసే వారికి ఎంతో కొంత సహాయం చేసి ఆదుకోవాలన్నారు. మన చుట్టూ సమాజంలో ఉన్న పేద ప్రజలకు పాఠశాల, కళాశాల ఫీజులు చెల్లింపు, తదితర ఏదో రకమైన సహాయం అందించి ఆదుకోవాలన్నారు.ఇతరులకు సహాయం చేయాలంటే పెద్ద వ్యాపారవేత్తలు కావలసిన అవసరం లేదని మనసున్న మనిషిగా ఉంటే చాలని స్పష్టం చేశారు.గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ హిందూమతంలో ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని, క్రైస్తవ మతంలో సంపాదనలో దశమ భాగం విరాళంగా అందించాలని, ముస్లింలలో రెండున్నర శాతం దానధర్మాలు చేయాలని ఉందన్నారు. జిల్లాలో పి...4 కార్యక్రమాన్ని చాలా చక్కగా ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నందుకు కలెక్టర్ ను అభినందించారు. విద్యతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ తపనతో జిల్లా కలెక్టరు ఎంతగానో కృషి చేస్తున్నారని ప్రశంసించారు. సమాజానికి మన వంతు బాధ్యతగా ఎంతో కొంత సహకారం అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.తాను ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నానని, ఆ కార్యక్రమానికి రావాలని కోరుతూ ఒక అనాథ ఆశ్రమం పెట్టాలని ఆలోచన ఉందని అందుకోసం రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎలా బంగారు కుటుంబాలను తీర్చిదిద్దుతున్నామో వివరించారు. బంగారు కుటుంబాలు షేక్ ముంతాజ్, ఓలీ దుర్గా ప్రశాంతి తమను మార్గదర్శియులు ఏ విధంగా ఆదుకున్నారో తెలియజేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆర్టీసీ చైర్మన్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ మార్గదర్శిలుగా కృషి చేస్తున్న మెగా ఇంజనీరింగ్ లిమిటెడ్ ప్రతినిధులు చింతయ్య, తులసీదాస్, వాసవ్య మహిళా మండలి గన్నవరం ప్రతినిధి బొల్లినేని కీర్తి, విద్యావేత్త కొమరగిరి చంద్రశేఖర్, కొల్లు ఫౌండేషన్ ప్రతినిధి సూరిబాబు, ఇమ్మడిబత్తుల దిలీప్ కుమార్, పెనుమోలు ప్రభాకర్, వేము కోటేశ్వరరావు మానస, వెంకట బసవ సత్యనారాయణ, సాగి కృష్ణంరాజు, చలసాని ప్రసాద్, తాతినేని విజయబాబు, చిన్నమ నాయుడులకు ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు.



# పుచ్చకాయ జ్యూస్, సుగంధి విక్రయించిన జిల్లా కలెక్టర్ కుమార్తె



**స్టాల్ను సందర్శించి కొనుగోలు చేసిన జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కుమార్**

మచిలీపట్నం: మార్చి 30,(మనం న్యూస్)ః కలెక్టరేట్ ప్రాంగణంలో సోమవారం జిల్లా కలెక్టర్ డీకే బాలాజి కుమార్తె చిన్నారి ముగిలు ప్రత్యేక చారిటీ జ్యూస్ స్టాల్ను ఏర్పాటు చేసి పానీయాలు విక్రయించింది. తన స్నేహితురాలు రుత్వికతో కలిసి ఈ స్టాల్ను నిర్వహిస్తూ పుచ్చకాయ జ్యూస్, సుగంధి పానీయాలను విక్రయించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్ కుమార్ స్టాల్ను సందర్శించి పుచ్చకాయ జ్యూస్, సుగంధి పానీయాలను కొనుగోలు చేశారు. అనంతరం చిన్నారులను అభినందిస్తూ, చిన్న వయస్సులోనే సేవా కార్యక్రమాల పట్ల ఆసక్తి చూపడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో సామాజిక బాధ్యతా భావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. చిన్నారుల్లో సేవా భావం, దాతృత్వం, సామాజిక బాధ్యత పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమం కలెక్టరేట్కు వచ్చిన అధికారులు, సిబ్బంది, సందర్శకులను ఆకట్టుకుంది. స్టాల్ వద్ద అందుబాటులో ఉంచిన పానీయాలను కొనుగోలు చేస్తూ పలువురు ఈ చారిటీ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. విజిలెన్స్ డిప్యూటీ కలెక్టర్ పోతురాజుతో పలువురు కలెక్టరేట్ ఉద్యోగులు పానీయాలను కొనుగోలు చేశారు. జ్యూస్ స్టాల్ ద్వారా సమకూరిన ఆదాయాన్ని సేవా కార్యక్రమాల కోసం వినియోగించనున్నట్లు చిన్నారులు తెలిపారు. ఈ కార్యక్రమం కలెక్టరేట్ వాతావరణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

